

18 వ వసంతంలోకి

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్





శుక్రవారం 7 ఫిబ్రవరి 2025 పేజీలు 9


రాజేంద్రనగర్ నియోజకవర్గంలో

# 3 రిజర్వాయర్ల ప్రారంభం

- ప్రెషర్ ఫిల్టర్ సైతం ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబు
- పాల్గొన్న మండలి ప్రధాన విప్ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): ఓఆర్ఆర్ వరకు తాగునీటి సరఫరాను మరింత మెరుగుపరిచేందుకు, కొత్తగా ఏర్పడిన కాలనీలకు కూడా తాగునీటిని అందించేందుకు జలమండలి కృషి చేస్తోంది. ఇందులో భాగంగా రాజేంద్ర నగర్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రాంతంలో మంచినీటి సరఫరాను విస్తరించేందుకుగానూ నూతనంగా మూడు రిజర్వాయర్లను నిర్మించింది. ఈ రిజర్వాయర్లను ఫిబ్రవరి 6వ తేదీన గడ్డం ప్రసాద్ కుమార్, శాసన సభ స్పీకర్, శ్రీధర్ బాబు, ఐటీ, %జు ఉజ%, పరిశ్రమలు %ఉ% వాణిజ్యం మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ కలిసి ప్రారంభించారు. మిగతా 2లో



# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## జిహెచ్ఎంసి అధికారులతో పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : చందానగర్ సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్ లలో నెలకొన్న పలు సమస్యలు,పెండింగ్ పనులు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పీఏసీ,ఎమ్మెల్యే చైర్మన్ ఆరెకపూడి గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చందానగర్ సర్కిల్ పరిధిలోని డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలకు పరిష్కారాలు, చేపట్టె పలు అభివృద్ధి పనులతో, ప్రజల ఇబ్బందులను తీర్చే విధంగా చర్యలు చేపట్టే విధంగా పలు సూచనలు ఇచ్చామని తెలిపారు. అసం పూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అభివృద్ధి కార్య క్రమాలపై సమీక్ష నిర్వహించి చేపట్టవలసిన పనులలో జాప్యం నివారణకు చర్యలు చర్చించామన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రథమ ప్రాధాన్యతగా పనులు చేపట్టాలని, కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశం లో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ కెవికె రాజు, డీఈ దుర్గాప్రసాద్, డీఈ శ్రీదేవి, ఏఈలు ప్రశాంత్, సంతోష్, నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సీతక్క



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : దివ్యంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది అని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు, గురువారం ప్రజభవన్ లో తెలంగాణ ఎలక్ట్రిసిటీ దివ్యంగ ఉద్యోగుల సంగం నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ ప్రజభావన్ లో మంత్రి సీతక్క ఆవిష్కరణ చేసారు, ఈ సందర్బంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న దివ్యంగుల సమస్యలను వెంటనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టి కి తీసుకువెళ్తానని తెలిపారు, యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు శ్రవణ్ కుమార్, ఇందూర్ రోషన్ లు దివ్యంగ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ల విషయం లో తమకు ప్రాధాన్యత దక్కేలా చూడాలని, దివ్యంగుల కమిషన్ ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్క ని కోరగా ఆమె సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు, ఈ కార్యక్రమం లో యూనియన్ కోశాధికారి సాంబశివరావు, గౌతమ్ నాగ్, పి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాబోవు పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

–సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరాబోవు పండుగలు ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు ఇరు మతాలకు చెందిన ప్రతినిధులు,స్థానిక ప్రజలు తమ పోలీసులకు పూర్తిగా సహకరించాలని సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా కోరారు. గురువారం సంజరి ఫంక్షన్ హాల్‌లో సౌత్ జోన్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో జోన్ అదనపు డి.సి.పి. మహ్మద్ మాజీద్,మీర్‌చౌక్ డివిజన్ ఏ.సి.పి. వెంకటేశ్వర్‌రావు, చార్మినార్ డివిజన్ ఏ.సి.ప. పి. చంద్రశేఖర్, ఫలక్‌నుమా డివిజన్ ఏ.సి.పి. ఎం.ఎ. జావిద్,ఛత్రీనాక డివిజన్ ఏ.సి.పి. సిహెచ్. చంద్రశేఖర్‌లు పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో శ్రీకిషన్ శర్మ,మహ్మద్ మోజ్ పలువురు ఎస్.ఐ.లు,పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ ముందు నిరసన



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ శ్రీ చైతన్యలో చదువుతున్న విద్యార్థిని మృతి చెందడంతో వివిధ పార్టీల ఆధ్వర్యంలో స్కూల్ ముందు ధర్నా చేశారు. మిగతా 2లో

# తప్పుల తడకగా 'సమగ్ర కులగణన సర్వే'

**-కామల్ల ఐలన్న, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు - తప్పుడు కుల గణన రిపోర్టును నిరసిస్తూ... ఈనెల 8న నిరసన దీక్ష**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేసిన సమగ్ర కులగణన సర్వే తప్పుల తడకగా ఉందని బీసీ కులాల ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు కామల్ల ఐలన్న విమర్శించారు. గురువారం మౌలాలి ఓల్డ్ సఫిల్ గూడ లోని బీసీ భవన్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమా వేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల ఐలన్న మాట్లాడుతూ..ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగణన సర్వే లో, బిసి వర్గాలను తక్కువ చేసి చూపారని వాపోయారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనాభా అధికంగా ఉందని తెలిపారు. పాలకులు నిర్లక్ష్యం వల్ల బీసీ వర్గాలు ఏళ్ళ తరబడి సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల అన్నింటిలో వివక్షకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలందరూ సంఘటితమై రాజ్యాధికారంలో న్యాయమైన వాటా సాధించేందుకు సమర శంఖం పూరిం చి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల 8 శనివారం ఉదయం 10 గంటలకు మల్కాజిగిరి ఆనంద్ బాగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తలపెట్టిన నిరసన దీక్షకు బీసీ వర్గాల ప్రజలు, బహుజన బాంధవులు అధిక సంఖ్యలో హాజరై, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జీనుకుంట్ల రమేష్ గౌడ్, కార్యదర్శిలు చేగూరి రామ్మోహన్,కాసర్ల నాగరాజు, ఉడుత నవీన్, జోగు శ్రీనివాస్,డి.దశరథ్, సిహెచ్ వెంకట య్య, బి.లక్ష్మీనారాయణ,ఇ.గోపాల్, నరసిం హచారి, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

## నగరంలో సౌదీ నైట్స్ షార్ట్ ఫిలిమ్స్ ప్రదర్శన




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : విలక్షణ కథనాంశంతో సౌదీ అరేబియా ఫిలిం కమిషన్ నిర్మించిన చిత్రాలను బంజారాహిల్స్ లోని ఆర్కే పివిఆర్ లో ప్రదర్శించారు. సౌదీ అరేబియా, భారతదేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు డోమ్ ఎంటర్టైన్మెంట్స్ మహమ్మద్ మురారి తెలిపారు. నగరం తో పాటు బెంగళూరు, ముంబై పట్టణాలలో ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. ఇరుదేశాల మధ్య చలనచిత్ర బంధాలను సైతం ఇది బలోపేతం చేస్తుందని ఆశ భవం వ్యక్తం చేశారు. ఇండో సౌదీ మేలవింపు, మీరు దేశాలకు చెందిన కళాకారులతో రూపుదిద్దుకున్న మష్నియాస్ లైఫ్, స్లేవ్ సినిమాలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో లక్కీ మురాని, మజ్జార్ నడియాద్ వాలా, అలీ మురాని తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జిహెచ్ఎంసి కన్వీనర్‌గా పాసికంటి మల్లేష్



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జిహెచ్ఎంసి కన్వీనర్ గా పాసికంటి మల్లేశం నియమించారు. గురువారం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (98/2023) రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ పాసికంటి మల్లేష్ కు జిహెచ్ఎంసి కన్వీనర్ గా నియమించి నియమక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం గౌరాధ్యక్షులు వేముల బాలరాజు, చీఫ్ అడ్వైజర్ డాక్టర్ మార్త రమేష్, ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాస్, కోశాధికారి బింగి నవీన్ కుమార్, టిఆర్పిఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి : ఎర్రబెల్లి సతీష్ రావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంది రమ్మ ఇల్లు ఇవ్వాలని శేరిలిం గంపల్లి నియో జకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. డివిజన్ లోని వార్డు కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ధరఖాస్తు చేసుకున్న ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

---

IN THE COURT OF THE HON'BLE III ADDL . JUNIOR CIVIL JUDGE - CUM- III ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS , MEDCHAL - MALKAJGIRI DISTRICT.AT : KUSHAIGUDA
O.S. NO. 54 OF 2025

BETWEEN:
URLAPU SITA, W/O. LATE URLAPU RAMAKRISHNA AND OTHERS
... PLAINTIFFS
AND
THE TAHSILDAR KEESARA MEDCHAL
... DEFENDANTS
TO,
ALL CONCERNED .... DEFENDANTS

NOTICE

That the above named plaintiffs have filed the above said suit for declaration of legal hairs of deceased Urlapu Ramakrishna who died on 11-03-2020 and the said matter is posted on 24-02-2025. If any person / persons are having any claim or objection, then they may appear before the above said Hon'ble court on the said date at 10 :30 AM either in person or through the counsel, failing which the matter will be decided in your absence as per law.

SCHEDULE OF PROPERTY

All that the semi- finished house on Plot No. 142 part ( West side) , in Sy. Nos. 577,583 and 584, admeasuring 90 Sq. Yards or 75.24 Sq.mtrs, with total plinth area 1421 Sft.,(710.50 sft., in Ground Floor + 710.50sft., in First Floor ) R.C.C., Situated at Dammaiguda H/O Nagaram Village , DammaigudaGramapanchayathKeesara Mandal, Medchal- Malkajgiri District. , and bounded by :- NORTH : 32' WIDE ROAD, SOUTH : PLOT NO.147, EAST : PLOT NO. 142 PART, WEST : PLOT NO. 141

// BY ORDER OF THE HON'BLE COURT //
**MANTRI VENKATESH,**
ADVOCATE
7981935026

---

PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE PRINCIPLE SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT L.B.NAGAR
S.O.P. No. 4 OF 2025

BETWEEN:
Panda Sri Hari Rao and 2 Others
...Petitioners
AND
1. The Manager, HDFC Asset Management Co. Ltd Dilsukhnagar, Hydeabad- 500 060.
2. All Concerned. ...Respondents

To,
All Concerned

t is hereby notice to the General Public that the Petitionershad filed a case vide S.O.P.No. 4 of 2025on the file of the Hon'ble Principle Senior Civil Judge, Ranga Reddy District at L.B.Nagar seeking for the relief of grant of Succession Certificate in favour of the petitioners to claim the Mutual Funds invested by Smt. Late. SiddabathuniSitaravamma into the HDFC Mutual Funds i.e., 1st Respondent in a scheme vide "HDFC Short Term Debit Fund-Growth" bearing Folio No. 14144807/72 with units of 78,079.860 having the Net Asset Value of Rs. 22, 55,375.80/- (Rupees Twenty Two Lakhs Fifty Five Thousand and Three Seventy Five and Eighty Paisa Only) as on 01-04-2023 to 31-3-2024 and also the interest/dividend/consequential benefits if any accrued thereupon to the total invested mutual fund amount as on the date of disposal of the above petition

The above case is posted on 10-03-2025. If any person (s) had any objection to it, he/ they may approach the Hon'ble Court on 10-03-2025 at 10.30 am, either in person or through their counsel duly instructed. Otherwise, the matter will be decided exparte.

//By the Order of the Court//
A.Mahesh, Advocate
#H.No. 15-261/5, Flat No. 103, Shailaja Enclave, Meerpet, Hyderabad-500 097.Cell No. 9951982280

---

IN THE COURT OF THE HON'BLE I ADDITIIONAL JUNIOR CIVIL JUDGE CUM V ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: MEDCHAL-MALKAJGIRI DIST AT: L.B. NAGAR
EP.No. 18 OF 2024
IN
OS. No. 594 of 2010

Between:
A. Chandrashekar and another
.. Decree Holder / Plaintiff
AND
B. Maniram naik
.. Judgment Debtor/ Defendant

To
B. Maniram Naik S/o Narasimhulu Naik, aged about 53 years, Occ: Business, R/o Canara nagar, Peerzadiguda Village, Ghatkesar Mandal, Now in Medipally Mandal, Ranga Reddy District
...JDR/ Defendant

It is hereby informed that the above execution petition is filed by my client against you before the above mentioned Hon'ble court- to punish you for disobeying the judgement and decree passed by the Hon'ble court in OS. No. 594 of 2010 dated: 03-02-2012 against you with respect to their plot no. 74 admeasuring 349 Sq. yards in Sy. No. 101, Medipally Village and Mandal (Old Ghatkesar Mandal), Medchal Malkajgiri District (Old Ranga Reddy District)and the said case is posted for your appearance on 17-02-2025 and you may appear personally or through your counsel, otherwise the Hon'ble Court may decide the matter exparte if you did not choose to appear on the above mentioned date.

// ORDER OF THE HON'BLE COURT//
M/S. R. Balasubramanyam
P. Anasuya, K. Sudheer Kumar,
K.S.J. Swaroop, ADVOCATES
# Shop No.431, Sri Lakshmi White House Handlooms Textiles and Jewlleries, hopping Complex, Near Metro Pillar No.1641, Doctors Colony, Saroornagar, Hyderabad,Rangareddy District -500035.
Mobile: 9948125551.

---

NOTICE
IN THE COURT OF THE IstADDL.SENIOR CIVIL JUDGE-CUM-1ADDL. CHIEF JUDICIAL MAGISTRATE, RANGA REDDYAT L.B.NAGAR
O.S.No. 59 OF 2025

Between :
Smt. Hema Kolluri and another ...Plaintiffs
AND
The Thasildar Saidabad, and all concerned
... Defendants

To,
1) The Thasildar, Saidabad, Saidabad Mandal, Opp : Rose Garden Function Hall, Sagar Road, Hydrabad, 500059
2) All Concered

Please take notice that the above Plaintiffs have filed the above case on the file of Hon'ble Ist Additional Senior civil Judge-cum-Chief Judicial Magistrate, Ranga Reddy District at L.B.Nagar, against the Defendants. The above case is posted for the Appearance of the Defendants on 10-March-2025at 10:30 AM,for the relief of declaration of legal heirs of Late Atluri Sai Babu and declare the plaintiffs as owners of the below mentioned Schedule "A-H" properties for your appearance before the Hon'ble Court in person or through your counsel, failing which the case will be proceed further and it will be decided on merits in your absence.

**SUIT SCHEUDLE "A" PROPERTY**

All that part and parcel of the Plot No. 83 and 83 in Sy.No. 249/1, 249/^A, ^B, ^C, 251/^A, ,1,2,3 and 252/^A, ^B, ^C, total admeasuring 300 square yards or 250.83 square meters situated at Injapur Village, Hayath Nagar Mandal, under the jurisdiction of Sub Registrar Hayath Nagar, now under Vanasthalipuram, Ranga Reddy district and bounded as follows: North: Plot No.82 :South: 30 Feet wide Road : East : Plot No. 85 and 86 :West : 25 Feet wide Road

**SUIT SCHEUDLE "B" PROPERTY**

All that part and parcel of the Plot No. 13 admeasuring 227 square yards in Sy.No. 258/Part, (HMDA approved layout vide Lay out Permit No. 000398/LO/ Plg/HMDA/ 2021 under the name and style of "SREE BALAJI COUNTY" Mansanpally Revenue village and Gram Panchayat, Maheshwaram Mandal, Ranga Reddy district under SRO, Maheshwaram and bounded as follows :North : Plot No. 14,South : Neighbours land, East : Plot No. 36, West : 30 Feet wide Road

**SUIT SCHEUDLE "C" PROPERTY**

All that part and parcel of the Plot No. 1 admeasuring 239.31 square yards in Sy. No. 290/A, 290/E3, 290/E, 290/EE, 290/AA and 229/E2 Mansanpally Revenue village, Maheshwaram Mandal, Ranga Reddy district under SRO, Maheshwaram and bounded as follows :North:70 Feet wide road, South: Park, East: Plot No.2 ,West : Plot No. 71 and 72 (Sree Balaji County )

**SUIT SCHEUDLE "D" PROPERTY**

All that part and parcel of the Plot No.26 admeasuring 223.93 square yards in Sy.No. 290/A, 290/E3,290/E, 290/EE and 229/AA and 290/E2 of Mansanpally Revenue Mandal, Maheshwaram Mandal, Ranga Reddy district under SRO, Maheshwaram and bounded as follows :North : Plot No. 27 and 28, South : Plot No. 25 East : Neighbours land, West : 30 feet wide road

**SUIT SCHEUDLE "E" PROPERTY**

All that part and parcel of the Plot No.16 Northern Part admeasuring 98.00 square yards in residential layout called "PRUTHVI PRRAMID CITY" Phase-II, F-Block, in DTCP Approved layout Vide C.No. 1054/2017/ HRO/H1, and confirmed in L.P.No. 420/2017/ HRO/H1 in Sy. No. 260/42 and 260/43/AA, situated at Kadthal village, Kadthal Mandal, Rang Reddy district under SRO, Maheshwaram and bounded as follows:North : Plot No. 17, South : Plot No.16Southern part, East : Plot No. 1, West : 33 feet wide road

**SUIT SCHEUDLE "F" PROPERTY**

All that part and parcel of the Plot No.3A, admeasuring 218.00 square yards in residential layout called "VANYAMITRA HOMES" Phase-I, in Sy. No. 309/A, 227/^A, and 309 situated at Kadthal village, MaisigandiGarm Panchayat, Amangal Mandal, Mahaboob Nagar district , now under Ranga Reddy district and bounded as follows :North : Existing Road, South : Plot No. 4, East : Plot No.3B of K.Srinivas Rao and Plot No.3C of common sub-road for Plot No. 3A & 3BWest : Plot No. 2

**SUIT SCHEUDLE "G" PROPERTY**

All that part and parcel of the Plot No.3B, admeasuring 170.00 square yards in residential layout called "VANYAMITRA HOMES" Phase-I, in Sy. No. 309/A, 227/^A, and 309 of Kadthal village, MaisigandiGarm Panchayat, Amangal Mandal, Mahaboob Nagar district, now under Ranga Reddy district and bounded as follows :North : Plot No. 3C of Common sub Road for plot No. 3A&3B , South : Plot No. 4 East : 40 feet wide road, West : Plot No. 3A

**SUIT SCHEUDLE "G" PROPERTY**

All that part and parcel of the Plot No.3C, admeasuring 37.00 square yards in residential layout called "VANYAMITRA HOMES" Phase-I, in Sy. No. 309/A, 227/^A, and 309 of Kadthal village, MaisigandiGarm Panchayat, Amangal Mandal, Mahaboob Nagar district , now under Ranga Reddy district and bounded as follows :North : Existing road, South : Plot No. 3B, East : 40 feet wide road ,West : Plot No. 3A

**SUIT SCHEUDLE "H" PROPERTY**

All that part and parcel of the Plot No.443 admeasuring 200.00 square yards in Sy. No. 67/12 and 67/17, Parts of JB's SERENE CITY, PHASE-I) (HMDA) situated at Khanapur village Ibrahimpatnam Mandal, Ranga Reddy district, SRO, Ibrahimpatnam and bounded as follows :North : Plot No. 444, South : open Area, East : Plot No. 442 , West : 33 Feet wide Road

By the Order of the Court
Sd/- P. Amarender Reddy, A. Chakravarthy (Advocates), R/o 17-1-388/P/91, Laxmi Nagar Colony,Saidabad, Hyderabad-500059
Cell : 9246501212

---

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT: SECUNDERABAD
O.S.No. 113 OF 2025

Between:
Parmat Kausalya & 2 others
...PLAINTIFFS
AND
1.Mandal Revenue Officer, Tirmulgherry
2. ALL CONCERNED
... DEFENDANTS

To
2. ALL CONCERNED

Whereas the Plaintiffs filed the above suit for Declaration against, to declare them as Legal heirs of Late Parmat Balaiah who died on 10.11.2019, if any person's having any right, claim or objection of whatsoever nature are hereby summoned to appear in person or by a pleader duly instructed, the above case is posted to 06.03.2025 at 10.30 a.m. Take notice that in absence of your appearance on the aforesaid date and time the case will be decided ex-parte.

BY ORDER OF COURT
Sd/- Y. PRASHANT *B.Com L.L.B*
(TS 4280/1999)
P. MAHESHWARI, Advocates
H.No. 1-9-32, Pedda Thokatta, Near Arya Samaj Mandir, New Bowenpally,
SECUNDERABAD - 500 011.
Mobile No. 9849289147

---

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, SECUNDERABAD, AT: SECUNDERABAD
O.S. NO. 108 OF 2025

BETWEEN
B.R. Raju. ...Plaintiff
and
The Tahasildar. Begumpet Mandal, Hyderabad District & Another
...Defendants

To,
1. The Tahasildar, Begumpet Mandal, Hyderabad District , TS.
2. All Concerned ...Defendants

Take notice that the Plaintiff herein filed the above suit against you for Declaration of Legal Heir of Late. R.Chinnappa S/o. Late R.Ramanaidu who died on 25-10-1996 and Late Smt R.Lalitha Devi W/o Late R.Chinnappa who died on 31-08-2004 by leaving behind the Plaintiff is only there legal heir and there are no any other legal heirs of Late. R.Chinnappa S/o. Late R.Ramanaidu and Late Smt R.Lalitha Devi W/o Late R.Chinnappa are existing and the said case is stands posted to 05-03-2025 for your appearance and filing of Written Statement. Hence, you are hereby directed to be present before the above Hon'ble Court on 05-03-2025 at 10.30 A.M. either in person or through an Advocate. failing which the matter will be decided basing on the documents available on record and on merits.

(BY ORDER OF THE COURT)
(J. SHIVA KUMAR) Advocate
H.No.11-15-202/2, Street No.5, J.B. Colony, Saroornagar Mandal, Ranga Reddy District-500035
Cell: 9848 447 448.
Counsel for the Plaintiff

---

IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: AT: HYDERABAD.
O.S.NO. 15 OF 2025

Between:
Ramesh Kumar Jain and 2 Others
...PLAINTIFFS
AND
The Branch Managar LIC HOUSING FINANCE and Another ...DEFENDANTS
To
All Concerned (Defendant No. 2)

Please take notice that the Plaintiffs have filed the above suit for Declaration against the Defendants in respect of suit schedule properties, Hyderabad Properties i.e.,

SUIT SCHEDULE A PROPERTY

All that the premises bearing municipal No. 5-2-186 & 187, total admeasuring 938 Sq. yards or 784.16 Sq. Mtrs, situated at Jambagh, Hyderabad and bounded by :- NORTH: Neighbor House SOUTH: House of Ambadas Rao Mukhedkar EAST: Road WEST: Neighbor's Property.

SCHEDULE B PROPERTY

All that the Flat No. 201 on Second floor of "BHAGYA RATNA MAHAVEER JAIN ENCLAVE" with buildup area of 1020 Sq. Feets together with undivided share of Land admeasuring 31 Sq yards out of 938 Sq. yards constructed on premises bearing municipal No. 5-2-186 and 5-2-187 total land admeasuring 938 Sq. Yards or 784.16 Sq. Mtsalong with 120 Sq. fts of Car/two wheelers Parking area in Complex, situated at Jambagh, Hyderabad and bounded by:- NORTH: Open duct and Flat No. 202 SOUTH: Open to Sky a EAST: Corridor WEST: Open to Sky.

a. To Declare the Plaintiff No.1 to 3 as Legal Heir of Late Chandra Devi Jain who Died on Dt.24.01.2006.
b. To Declare the Plaintiff No.2 as Successor and Possessor of the Suit Schedule Property by Virtue of Will Deed Dt.18.10.2005.

Hence any person having any objection may appear before this Hon'ble Court on 03.03.2025 at.10.30.a.m either in person or through an Advocate. Otherwise, the matter will be decided in favour of the Plaintiffs.

BY ORDER OF THE COURT
K. SUNIL SINGH NAVEEN KUMAR RITESH YADAV ADVOCATES H.N0.1-9-319/1/A, Vidyanagar, Hyderabad-44.

### తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్

# డైరీని ఆవిష్కరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ హెల్త్ ఏడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ-క్యాలండర్‌ను గురువారం మినిస్టర్స్ కాలనీలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ లాంఛనంగా ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ఈ డైరీ ఆరోగ్య సిబ్బందికి చాలా ఉపయోగపడుతుందని,ఈ డైరీలో ఆరోగ్య కార్యక్రమాలపై సమగ్ర సమాచారాన్ని పొందుపరచడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ డైరీని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని, వైద్య,ఆరోగ్య శాఖకు సంబంధించిన గవర్నమెంట్ ఆర్డర్స్,క్లినికల్ ఎ స్టాబ్లిష్ యాక్ట్ గురించి,పి.సి. అండ్ పిఎన్‌డిటి యాక్టు గురించి పూర్తి సమాచారాన్ని పొందుపరిచారు. రాష్ట్రంలోని హెల్త్ ఏడ్యుకేటర్స్ అండ్ మీడియా ఆఫీసర్స్ ప్రజల్లో ఆరోగ్య కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారాన్ని ,అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు కొప్పు ప్రసాద్, జక్కుల రాములు, కిరణ్‌రెడ్డి,తిరుపతిరెడ్డి, రామాంజనేయులు, వేంకటేశ్వర్లు ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహాగారిని ప్రత్యేకంగా శాలువాకప్పి,పుష్పగుచ్ఛం అందజేసి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కొప్పు ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల రాములు,జనరల్ సెక్రెటరి కిరణ్‌రెడ్డి,కోశాధికారి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు రామాంజనేయులు,జాయింట్ సెకెటరి వెంకటేశ్వర్లు, శంకర్, రేష్మా,పూర్ణిమ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## జలమండలి అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇబ్బందులు : కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

హయత్ నగర్, మేజర్ న్యూస్: జలమండలి అధికారుల నిర్లక్ష్యంతోనే డివిజన్ పరిధిలోని పలు కాలనీలో సమస్యలు తలెత్తుతున్నాయని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు డివిజన్లోని సత్యనారాయణ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కాలనీలో పూర్తిస్థాయిలో భూగర్భ డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో అవస్థలు పడుతున్నామని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన జలమండలి అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బందులు తప్పడం లేదని, కొత్త భూగర్భ డ్రైనేజీ పైప్లైన్ నిర్మాణం కోసం నిధులు మంజూరై ఏడాది గడుస్తున్నా ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీలో కొత్త విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మదర్ డైరీ సమీపంలోనీ శుభోదయం కాలనీ వద్ద ప్రధాన రోడ్డు మార్గంలో చెత్తాచెదారం చూసి కార్పొరేటర్ స్థానికులకు ఇక్కడ చెత్త వేయ వద్దని విజ్ఞప్తి చేశారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛ ఆటో లను చేయాలని కోరారు.



ఇక్కడ చెత్త తొలగించాలని ఇబ్బందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్, సంక్షేమ సంఘం సభ్యులు శక్తి సింగ్, నరసింహారెడ్డి, శ్రీను, నాగేష్, సత్తయ్య కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంతోనే ముగ్గురి పేదల ప్రాణాలు పోయాయి : జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: బిల్డర్, జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యం వల్లనే సెల్లార్ తవ్వకాల్లో ముగ్గురు నిరుపేదలు ప్రాణాలు కోల్పోయారని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అన్నారు. గురువారం ఆయన ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ మన్సూరాబాద్ డివిజన్ చంద్రపురి కాలనీలో సెల్లార్ త్రవ్వకాలలో కూలిన ఖమ్మం జిల్లాకు చెందిన కూలి పని చేసుకోవడానికి వచ్చిన ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. ఇంతవరకు సెల్లార్కు సంబంధిత బిల్డర్లు కాని, త్రవ్వకాలకు సంబంధించిన వ్యక్తులు స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెల్లార్ త్రవ్వకాల ఎలాంటి సెట్ బాక్ లేకుండా జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా, నిర్లక్ష్యంగా తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా నిర్మిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చనిపోయిన పేద కుటుంబాలకు రూ. 25 లక్షలు బిల్డర్ ఇవ్వాలని, మేయర్ ని కూడా చనిపోయిన ఒక్కొక్క వ్యక్తికి రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సెల్లార్ త్రవ్వకాల వల్ల పేద ప్రజల ప్రాణాలు బలిగొన్నదని తగిన జాగ్రత్తలు తీసుకొని బిల్డర్లు నిర్మాణాలను చేపట్టాలని, జిహెచ్ఎంసి అధికారులు కూడా ఇలాంటి సెల్లార్లపై అనుక్షణం తగిన జాగ్రత్తలు సూచనలు చేపట్టి సరైన అనుమతులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రపురి కాలనీ సభ్యులు వెంకటరెడ్డి, సోమిరెడ్డి, బాపిరెడ్డి రాజ్కుర్ రెడ్డి, బీజేపీ డివిజన్ అధ్యక్షులు హరీష్ రెడ్డి, రమేష్ చారి, పొరంద సాయి, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన సరూర్‌నగర్ మండల తహసీల్దార్ పి. వేణుగోపాల్



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః "సూర్య" దిన పత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను గురు వారం సరూర్‌నగర్ మండల కార్యాలయంలో మండల తహ సిల్దార్ పి. వేణుగోపాల్ చేతుల మీదుగా లాంఛనంగా ఆవిష్క రించారు. అనంతరం పి. వేణు గోపాల్ మాట్లాడుతూ సూర్య దినపత్రిక బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలిచి,బి.సి.ల కుల వృత్తులపై ప్రత్యేకంగా కథనాలు ప్రచురించి, వారి ఆదరణను చూరగొన్నదని ఆయన చెప్పారు.

ఉత్తరాఖండ్‌లో ఎన్నికల్లో కమలం సునామీ.. త్వరలో ఢిల్లీలో కూడా..

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు -రవి ప్రసాద్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: హర్యానా, మహారాష్ట్ర తర్వాత, ఇప్పుడు తాజాగా ఉత్తరాఖండ్ మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘోర ఓటమి పాలైంది. మొత్తం మేయర్ స్థానాలు 11 ఉండగా ఏ ఒక్క దానిలో కూడా కాంగ్రెస్ గెలవలేకపోయింది. అలాగే మున్సిపల్, నగర పంచాయితీ స్థానాల ఫలితాల్లో ఇండిపెండెంట్ అభ్యర్థుల తర్వాత కాంగ్రెస్ మూడో స్థానంలో నిలిచిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసా గౌడ్ తెలిపారు. బీజేపీః 10, కాంగ్రెస్ః 0, ఇతరులుః 1 ఈవీఎంలతో బీజేపీ గెలుస్తుందని గగ్గోలు పెడుతున్న కాంగ్రెస్ పార్టీను ఈ సారి ప్రజలు బ్యాలెట్ పేపర్‌తో ఓడించారని రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈ సారి కాంగ్రెస్ పూర్తిగా తుడిచి పెట్టుకుపోయిందని గెలిచిన ఒక స్వతంత్రుడు కూడా బీజేపీ రెబల్ ఢిల్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ విజయ దుందుభి మోగిస్తుందని పలు ఎగ్జిట్ సంస్థలు వెల్లడించడం జరిగిందని దేశం మొత్తం భారత ప్రధాని నరేంద్రమోడీ పాలనలో సంస్కరణలకు నిదర్శనమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు.

### జాతీయ స్థాయి సైలెంట్ ఒలంపియాడ్ స్పోర్ట్స్ మీట్‌లో

## సత్తా చాటిన వారికి అభినందనలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః జాతీయ స్థాయిలో ముంబైలో జరిగిన సైలెంట్ ఒలంపియాడ్ స్పోర్ట్స్ మీట్‌లో మలక్‌పేట ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల విధ్యార్థులు పాల్గొని తమ సత్తా చాటారు. మలక్‌పేటలోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో స్పోర్ట్స్ మీట్ లో పతకాలు సాధించిన విధ్యార్థులను వికలాంగుల సహకార సంస్థ డైరెక్టర్ బి. శైలజ, వ్యాయామ ఉపాధ్యాయురాలు శేషారత్నం, పాఠశాల ప్రిన్సిపాల్ కె. నాగలక్ష్మి తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ స్పోర్ట్స్ మీట్ లో రన్నింగ్, లాంగ్ జంప్, చెస్, షాట్ పుట్ తదితర పోటీలలో బధిర ఆశ్రమ పాఠశాలక చె ందిన విద్యార్థులు 6 బంగారు పతకాలు, 12 రజిత పతకాలు, 5 కాంస్య పతకాలు సాధించారని, మొత్తం 23 పతకాలు సాధించి బెస్ట్ రన్నరప్‌గా పాఠశాలకు పేరు తీసుకువచ్చారని తెలిపారు. విధ్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతో పాటు క్రీడల్లో కూడా శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు. స్పోర్ట్స్ మీట్ లో విధ్యార్థులను ప్రోత్సహిస్తు సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులు శేషారత్నం, ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు యుగంధర్, రుక్మిణి, పరిమళ, అబ్దుల్ నజీర్‌లను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## డివిజన్ సుందరీకరణకు ప్రాధాన్యం

### -కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి



సనత్ నగర్,మేజర్ న్యూస్: సనత్ నగర్ డివిజనులో సుందరీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నామని స్థానిక బిఆర్ఎస్ కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి అన్నారు.డివిజన్ పరిధిలోని ఎస్ఆర్టిలోని ఎల్ఐజీ కాలనీలో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సనత్ నగర్ డివిజన్ను రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామన్నారు.మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు.మెరుగైన మౌలిక వసతులను కల్పిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు.అంతేకాకుండా సుందరీకరణకు ప్రాధాన్యం ఇస్తూ డివిజన్ ను సుందరంగా తీర్చిదిద్దడానికి శక్తి మేరకు పని చేస్తామని స్పష్టం చేశారు.అందుకు ప్రజల సహకారం తమకెల్లప్పుడూ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, అధికారులు సాయిసందీప్,జమీల్ పాషా, భాస్కర్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఖలీల్ బేగ్,బాలు,జమీర్ బేగ్,మహేశ్వరి, ఎల్ఐజి కాలనీ అధ్యక్షుడు అనంత రెడ్డి, ఎస్ఆర్టీ వాసులు విష్ణు,నరేందర్ రెడ్డి,శ్రీను, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### మాల శాసనసభ్యులు, వర్గీకరణపై అసెంబ్లీలో తమ గళం విప్పాలి : పబ్బతి శ్రీ కృష్ణ

హైదరాబాద్ /మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశా శ్రీయంగా చేస్తున్నటువంటి ఎస్సీ వర్గీకరణ విషయంలో, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, మండలి సభ్యులు వ్యతిరేకించాలని, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీకృష్ణ డిమాండ్ చేశారు. వర్గీకరణను అడ్డుకోవాలని లేనిచో రాబోయే ఎన్నికల్లో, వాళ్లకు మాలల ఓట్లు అడిగే నైతికత లేదన్నారు . కచ్చితంగా మాదిగ ప్రతినిధుల్లో మాదిరిగా ఐక్యతగా నోరు విప్పాలని మాలల జనాభాను ప్రభుత్వం



ఎందుకు తక్కువ చూపించిందో ఏ ప్రాతిపదికన మాలలను కేవలం 15 లక్షలకు పరిమితం చేసిందో తెలంగాణ ప్రజలకు, మాలలకు రాష్ట్ర ప్రభుత్వం చెప్పాల్సిన బాధ్యత ఉన్నదని మాల మహానాడు భావిస్తున్నదన్నారు. సుప్రీంకోర్టు తీర్పును సక్రమంగా చదవకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా మాలలను అత్యంత తక్కువగా చూపించి వర్గీకరణలో కేవలం ఐదు శాతం రిజర్వేషన్లు ఇవ్వడం అనేది రాజ్యాంగ సూత్రాలకు, అంబేద్కర్ సిద్ధాంతానికి పూర్తిగా భిన్నమైన, వ్యతిరేకమైనదని మేం భావిస్తున్నామన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన లెక్కల్లో రాజకీయ కుట్రలు దాగి ఉన్నాయని చెప్పడంలో మాకు ఎలాంటి అనుమానం లేదన్నారు.. ఎందుకంటే ఉమ్మడి రాష్ట్రంలో రెడ్లు ఇతర కులాల జనాభా కేవలం ఐదు శాతం లేదు. కానీ నేడు వాళ్ళ జనాభా 15 శాతం గా మారింది.

# నాచారం పటేల్‌కుంట నాలాపై రెండు వంతెనలు త్వరలో పూర్తి

## కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్




నాచారం, మేజర్‌న్యూస్ :నాచారం పటేల్‌కుంట నాలాపై రెండు వంతెనలను త్వరలోనే పూర్తి చేస్తామని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు. గురువారం నాడు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కార్పొరేటర్ వంతెనల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు నాచారం పటేల్‌కుంట నాలాపై ఎనిమిది వంతెనలు ఉన్నాయని తెలిపారు. వంతెనలు 30 సంవత్సరాల కంటే ముందు నిర్మించడం జరిగిందని తెలిపారు. నాలా ప్రవాహంకు అనుగుణంగా పెద్దగా లేకపోవడంతో చిన్న వర్షం కురిసినా లోతట్టు ప్రాంతాలలోకి నీళ్లు వచ్చి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. తాను అధికారులకు విషయాన్ని వివరించి 6 వంతెనలకు నిధులు మంజూరు చేయించి పెద్దవి కొత్తగా నిర్మించడం జరిగిందని తెలిపారు. పోచమ్మ టెంపుల్ అంబేద్కర్‌నగర్ వద్ద కొత్తగా నిర్మిస్తున్న వంతెన పనులు త్వరలోనే పూర్తి అవుతాయని తెలిపారు. అంబేద్కర్ విగ్రహం వద్ద 94 లక్షల రూపాయల వ్యయంతో వంతెన పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలుగ కుండా పది మీటర్లతో విశాలమైన వంతెనను నిర్మిచడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్, డీఈ బాలకృష్ణ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల ముత్యంరెడ్డి, విఠల్ యాదవ్, భూపాల్‌రెడ్డి, కట్ట బుచ్చన్నగౌడ్, ఎర్ర శ్రీనివాస్‌రెడ్డి, దాసరి కర్ణ, నర్సింగరావు, సావిత్రి, భాను, అశోక్, హరిబాబు, నాగరాజు, మోహన్‌రెడ్డి, హరిప్రసాద్, రెబల్ రాజు, ఈశ్వర్, కృష్ణ , షేక్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశానికే ఆదర్శం ..

**- అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కులగణన నిర్వహించి దేశ చరిత్రలో బిసిలను గుర్తించడమే కాకుండా వారిని రాజ్యాధికారం వైపు నడిపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ అన్నారు. బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అడుగులేస్తున్న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి లక్ష్యసాదకుడు అని అయన కొనియాడారు. హైదరాబాద్, వడ్డెర సంఘం రాష్ట్ర కార్యాలయంలో గురువారం అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. గత ముఖ్యమంత్రి కెసిఆర్ సామజిక అన్యాయానికి పాల్పడగా, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయా వర్గాల సాధికారత కోసం నిబద్ధతతో అడుగులేస్తున్నారని పేర్కొన్నారు. సామజిక సాధికారత సాధనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశానికే ఆదర్శమని తెలిపారు. దేశంలోనే మొట్ట మొదటి సారిగా బిసి కుల గణన చేపట్టి దశబ్దాల కాలంగా వెనకబాటుకు గురైన వెనకబడి తరగతుల అభ్యున్నతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలని అన్నారు. కుల గణన చేపట్టడంలో ఇతర రాష్ట్రల ముఖ్యమంత్రి ఎవరూ చేయలేని సాహాసాన్ని రేవంత్‌రెడ్డి చేసారని తెలిపారు. అంతే కాకుండా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి కుల గణన వివరాలను అధికారికంగా ప్రకటించడమే కాకుండా దేశ వ్యాప్తంగా కుల గణనను చేపట్టాలని అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదింపజేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన సాహసవంతుడన్నారు. ఎన్నికలవేళ కామారెడ్డిలో ప్రకటించిన బిసి డిక్లరేషన్ ప్రకారం, అధికారం చేపట్టిన ఏడాది లోపే కులగణనకు శ్రీకారం చుట్టాడని అన్నారు. 52 రోజుల పాటు అత్యంత శాస్రీయంగా కుల గణన చేపట్టి పూర్తి చేసిన ఘనత సిఎం రేవంత్ రెడ్డి దే అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలులో న్యాయ స్థానాల్లో చట్టపరమైన చిక్కులు ఎదురైతే, ప్రస్తుతానికి పార్టీ పరంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తామని అసెంబ్లీ వేదికంగా ప్రకటించడం గర్వనీయమని అన్నారు. బిసి వర్గాల జనాభా ప్రకారం విద్య, ఉద్యో, రాజకీయ రంగాలలో ప్రాతినిధ్యం కల్పించడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్తశుద్దికి నిదర్శనమని గుంజ శ్రీనివాస్ పేర్కొన్నారు.

## రోడ్ నిర్మాణానికి చర్యలు : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో దెబ్బ తిన్న రోడ్లతో స్థానికుల ఇబ్బందులను గుర్తించి, కొత్త రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమా ర్ అన్నారు. గురువారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జవహార్ నగర్ లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన, కాలనీ వాసులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ లో రోడ్డు సమస్యను పరిష్కరించాలని స్థానికులు కార్పొరేటర్ కు విన్నవించారు. కాలనీవాసుల అభ్యర్థన మేరకు, నిధులు మంజూరు చేయించి తప్పకుండా మీ కాలనీ లో రోడ్ వేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్, నారాయణ,మల్లేష్ గౌడ్, జాన్, కేసిరెడ్డి, ముత్యంరెడ్డి, కిషోర్,శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఆర్కిడ్స్' ద్వితీయ వార్షికోత్సవం



ముషీరాబాద్ /రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : నవనీత్ ఆర్కిడ్స్(లంగర్ హౌజ్ ) ద్వితీయ వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ నవీనత్ , ఫ్యాకల్టీ ఈ వేడుకను సమన్వయం చేసారు. పేరెంట్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బాలలు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు సందడిగా సాగాయి.




# గౌతంనగర్ డివిజన్ సమగ్రాభివృద్ధే ధ్యేయం

## కార్పొరేటర్ సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ సమగ్రాభివృద్ధే తన ధ్యేయమని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఆమె గౌతంనగర్ డివిజన్ పరిధి లోని ఇందిరా నెహ్రు నగర్ లో పర్యటించి, నూతనంగా చేపడుతున్న ఆర్ సీసీ పైపులైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...అన్ని, కాలనీలు, మురికి వాడలలో ప్రజలకు అవసరమైన కనీస సదుపాయాల కల్పనకు తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు.ప్రధానంగా తాగు, వాడుక నీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు ఏర్పాటుకు తాను ప్రథమ ప్రాధాన్యత ఇస్తు న్నానని చెప్పారు. డివిజన్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో నూతనంగా చేపడుతున్న అభివృ ద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి, సాధ్యమైనంత త్వరగా వాటిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావా లని తాను సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఇప్పటికే ఆదేశించానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజిగిరి నియోజకవర్గం సీనియర్ నేత మేకల రాము యాదవ్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి : చంద్ర రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో శుక్రవారం జరిగే సంక్షేమ సంఘం ఎన్నికల్లో బస్తీకి చెందిన ఇంటి యజమానులందరూ ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అధ్యక్షుడిగా మరోమారు గెలిపించాలని ఊట్ల చంద్రారెడ్డి బస్తీ వాసులకు విజ్ఞప్తి చేశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని ప్రతి ఒక్కరు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. బస్తీలోని రోడ్ నెంబర్ 9 లో గల శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో పోలింగ్ జరుగుతుందన్నారు. స్టీరింగ్ కమిటీ సభ్యులు ఇచ్చిన ఐడి కార్డుతో పాటుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు (ఆధార్ , డ్రైవింగ్ లైసెన్స్ ,ఓటర్ ఐడి )ఏదైనా ఒకటి వెంట తీసుకుని వచ్చి ఓటును వినియోగించుకోవాలని చంద్రారెడ్డి సూచించారు. ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో అధ్యక్షుడిగా మరోమారు గెలిపించాలని బస్తి వాసులకు చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# 8న 7 సాహిత్య పుస్తకాల ఆవిష్కరణ

**▶▶ ఆచార్య మసనచెన్నప్ప ▶▶ 60పుస్తకాలు:70వ పుట్టినరోజు!**



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : ఆధ్యాత్మికవేత్త , కవి ఆచార్య మసన చెన్నప్ప 70వ పుట్టినరోజును పురస్కరించుకుని ఈనెల 8న ఉదయం 10గంటలకు 7 సాహిత్యపుస్తకాల ఆవిష్కరణ సభను రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నారు. ఈమేరకు ఆచార్య మసనచెన్నప్ప ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. 70వ వసంతంలో 60పుస్తకాల రచయితగా ఆచార్యుడు కీర్తింపబడటం విశేషం! మసన చెన్నప్ప రచనలు(4): సంపూర్ణ యోగదర్శనం, అనుభవ మంజూష వ్యాససంపుటి, సరోజన నవల,ఈశ్వరస్తుతి ధ్యానమంత్రం పుస్తకాలను ఆవిష్కరిస్తారు. పెండ్యాల కిషన్ శర్మ రచన మక్తాహారం, ధూళిపాళ అరుణ రచించిన మసనచెన్నప్ప సమగ్రసాహిత్యం, డా.జి.నరసింహశర్మ రచన మసనచెన్నప్ప- పుస్తకాల ఆవిష్కరణ ఉంటుందని ఆచార్య మసన తెలిపారు.'ప్రమీలా శక్తిపీఠం విశిష్ట సాహితీపురస్కారం'ను డాక్టర్ బేబి రమణికి ప్రదానం చేస్తున్నారు.డా.చింతపట్ల వెంకటాచారి 'తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సు అవార్డు'ను ఈ సందర్భంగా మసన చెన్నప్పకు ప్రదానం చేస్తారు.ఈ వేడుకలో 11మందికి పైగా అతిథులు హాజరవుతున్నారు. డా.మామిడి హరిక్రిష్ణ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. బైసాదేవదాసు, తెలంగాణబీసీ కమిషన్ ఛైర్మెన్ నిరంజన్, జస్టిస్ .బి.చంద్రకుమార్ ,ఆచార్యకసిరెడ్డి వెంకటరెడ్డి, ఆచార్య కడారు వీరారెడ్డి , మహిళాయూనివర్సిటీ వీసీ ఆచార్య సూర్యాధనుంజయ్ ,ఆచార్య పిల్లలమర్రి రాములు అతిథులుగా హాజరవుతున్నారు. ఈమేరకు ఆచార్య మసనచెన్నప్ప ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# రోగికి నూతన జీవితాన్ని అందించిన మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు

## చిన్నతనంలోనే సున్తీ కారణంగా ఇన్‌ఫెక్షన్‌కు గురై పురుషాంగం కోల్పోయిన ఓ యువకుడు




హైదరాబాద్, మేజర్ న్యూస్: వైద్య చరిత్రలో అత్యంత అరుదైన, అసాధారణ కేసుకు తగిన చికిత్సనందించడం ద్వారా మెడికవర్ హాస్పిటల్ మరోమారు చరిత్ర సృష్టించింది. ఇన్‌ఫెక్షన్ కారణంగా చిన్నతనంలోనే పురుషాంగం కోల్పోయిన ఓ యువకునికి అతని ముంజేయి వద్ద పురుషాంగం అభివృద్ధి చేసి నూతన జీవితం ప్రసాదించారు. సోమాలియాకు చెందిన ఓ యువకుడు తన చిన్నతనంలో(4 ఏళ్ళు వయస్సు ఉన్నప్పుడు) చేయించుకున్న సున్తీ కారణంగా ఇన్‌ఫెక్షన్‌కు గురై తన పురుషాంగం పూర్తిగా కోల్పోయాడు. మూత్రవిసర్జన చేయాలన్న కూర్చొని చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. చివరకు అతను పెళ్లి సంసారానికి సామాజికంగా ఎన్నో వేధింపుల కు గురికావడంతో పాటుగా స్నేహితుల హేళనల తో తన పురుషాంగం సృష్టించుకోవడానికి ఎన్నో దేశాలలో ఎన్నో హాస్పిటల్స్‌కు తిరిగాడు కానీ అవన్నీ నిష్ఫలమయ్యాయి. చివరకు అతను హైదరాబాద్‌లోని మెడికవర్ హాస్పిటల్‌కు వచ్చాడు. అక్కడ సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, ఆండ్రోలజిస్ట్ డాక్టర్ రవికుమార్ తో పాటుగా ప్లాస్టిక్ సర్జన్ ద్వారా డాక్టర్ దాసరి మధు వినయ్‌కుమార్ ని కలిశారు. రోగి పరిస్థితిని పూర్తిగా పరిశీలించిన తరువాత పురుషాంగంతో పాటుగా వృషణాలను సైతం పునః సృష్టించాలని డాక్టర్లు నిర్ణయించారు. రోగి ముంజేయి వద్ద మైక్రో వాస్క్యులర్ సర్జరీ ద్వారా రేడియల్ ఆర్టెరీ ఫోర్‌ఆర్మ్ ఫ్లాప్ నుంచి పురుషాంగం పునఃసృష్టించారు. ఈ శస్త్రచికిత్స చేయడానికి 10గంటలు పైగా సమయం పట్టిందని సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, ఆండ్రాలజిస్ట్ డాక్టర్ ఏవీ రవికుమార్ అన్నారు. ఈ రోగి ఇప్పుడు సాధారణ పురుషుల్లాగానే మూత్రం పోయవచ్చని ఆయన తెలిపారు. రోగి ముంజేయి దగ్గర నుంచి పురుషాంగం, సృష్టించడం జరిగిందని కన్సల్టెంట్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ దాసరి మధు వినయ్ కుమార్ అన్నారు.'ఈ రోగి సర్జరీ జరిగిన మరో ఆరు నెలల నుంచి ఓ సంవత్సరం లోపు పురుషాంగం పరంగా పూర్తి స్పర్శను పొందాడు. స్పర్శ వచ్చిన తరువాత పినైల్ ఇంప్లాంట్ ని అమర్చారు. పినైల్ ఇంప్లాంట్ పెట్టినందువల్ల, అతను ఎలాంటి అనుమానం లేకుండా వివాహం చేసుకుని సంసారం చేయవచ్చు. అత్యంత అరుదైన కేసు అయినప్పటికీ సవాల్‌గా తీసుకుని ఈ శస్త్రచికిత్స ను విజయవంతంగా చేశామని అన్నారు. సోమాలియాకు చెందిన 19ఏళ్ల రోగి మాట్లాడుతూ "తన చిన్నతనంలో జరిగిన ఓ తప్పు వల్ల మానసికంగా ఎంతో క్షోభ ననుభవించాను. తాను ఆడ, మగ అనేది తెల్చుకోలేని స్థితి నుంచి ఇప్పుడు సంపూర్ణమైన పురుషునిగా స్వదేశానికి వెళ్తుండటం పట్ల సంతోషంగా ఉంది. మెడికవర్ హాస్పిటల్ సిబ్బందికి ధన్యవాదములు తెలుపుతున్నాను. త్వరలోనే వివాహమూ చేసుకోబోతున్నా అన్నారు.

# హైదరాబాద్‌లో ఫోర్త్ వర్డ్స్ జీసీసీ రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించిన గాలెంట్

★ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల విలువను పెంపులో ఏఐ యొక్క పాత్ర, రెండవ తరం ఏఐలో సవాళ్లు అవకాశాలు చర్చించబడ్డాయి

★ ఫోర్త్ వర్డ్స్ రిపోర్ట్: ఏఐ జీసీసీ భవిష్యత్తు జనరేటివ్ ఏఐ విధానాన్ని అవగాహన చేసుకోవడం ప్రారంభించబడింది

హైదరాబాద్, మేజర్‌న్యూస్: టాలెంట్ దేశపు ఏఐ ఇంజనీరింగ్ సంస్థ హైదరాబాద్‌లో తాజాగా ఫోర్త్ వర్డ్స్ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఆరంభించింది. ఈ ప్రీమియం ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్, భారతదేశంయొక్క గ్లోబల్ క్యాపాబిలిటీ సెంటర్లలో -ఆధారిత పరివర్తనను రూపొందించేందుకు ప్రముఖులందరినీ ఒకే వేదికపైకి తెచ్చింది. మొత్తం 60 మంది జీసీసీ లీడర్లు, 12కి పైగా ఫార్చ్యూన్ 200, 25కి పైగా ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో 5 లక్షలకుపైగా ఉద్యోగులను నిర్వహిస్తున్న వారు, ప్రధాన పరిశ్రమ రంగాలన్నింటినుండి ఈ సమావేశంలో భాగమయ్యారు. ఫ్రాన్సిస్కో డిసౌజా, కో ఫౌండర్ మాజీ సీఈఓ, కాగ్నిజెంట్, సుమీత్ చాబ్రియా, సీఈఓ, థాట్‌లింక్స్, మాజీ గ్లోబల్ సీఓఓ/సీఐఓ, బ్యాంక్ ఆఫ్ అమెరికా, హెచ్ఎస్‌బీసీ, అలాగే అశ్విన్ భరత్, సీఈఓ, గాలెంట్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, రెవేచర్ ఈ చర్చలకు నేతృత్వం వహించారు.

గాలెంట్ నిర్వహించిన ఫోర్త్ వర్డ్స్ కార్యక్రమం గ్లోబల్ సేవలు, వృత్తిపరమైన మార్పులు అభివృద్ధి చెందుతున్న సేవా నమూనాలపై ఏఐ ప్రభావాన్ని నేతలకు అవగాహన కల్పించేందుకు క్రాస్-ఇండస్ట్రీ సహకారాన్ని పెంపొందిస్తోంది. ఈ చర్చలు భారతదేశం ఏఐ ఆధారిత ఎంటర్‌ప్రైజ్ ఆవిష్కరణల్లో నాయకత్వం వహిస్తున్నదని బలపరిచాయి. ఏఐ యొక్క పూర్తి సామర్థ్యాన్ని విడుదల చేయడానికి సమిష్టిగా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. చాథామ్ హౌస్ రూల్స్ ప్రకారం నిర్వహించిన ఈ చర్చలు, ఏఐ అవకాశాలు మరియు సవాళ్లపై స్వేచ్ఛాయుతమైన సంభాషణలను ప్రోత్సహించాయి. ఈ కార్యక్రమంలోని ముఖ్యాంశాల్లో ఫైర్సైడ్ చాట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీనిని అశ్విన్ భారత్ సమన్వయం చేయగా, గ్లోబల్ ఇన్నోవేషన్, విలువ సృష్టిని వేగవంతం చేయడంలో ఏఐ జీసీసీ వ్యూహాలను ఎలా మారుస్తుందో పరిశీలించారు.

ఫ్రాన్సిస్కో డిసౌజా, సుమీత్ చాబ్రియా నేతృత్వంలో జరిగిన రౌండ్టేబుల్ చర్చలో ఏఐ వ్యూహాల అనుసంధానం, జనరేటివ్ ఏఐ విశిష్టత, వ్యాప్తి కలిగించే సవాళ్లు వంటి అంశాలపై స్వేచ్ఛాయుతమైన చర్చలు జరిగాయి. ఈ సిరీస్ జీసీసీ




పరిణామంలో ఏఐ కీలక పాత్రను స్పష్టంగా ప్రదర్శించింది. భారతీయ జీసీసీలు కేవలం ఏఐను అనుసరించడం మాత్రమే కాకుండా, సరికొత్త ఆవిష్కరణలను మోసుకొస్తూ, గ్లోబల్ సర్వీస్ ఎకోసిస్టమ్‌లో కొత్త విలువ సృష్టి ప్రమాణాలను ఏర్పరుస్తున్నాయని కార్యక్రమం ద్వారా ప్రదర్శించబడింది. ఈ సిరీస్‌లో జీసీసీలు సాధారణ సేవా కేంద్రాల నుంచి ఎంటర్‌ప్రైజ్ వ్యూహాలకు మౌలికంగా దోహదపడే కేంద్రాలుగా రూపాంతరం చెందుతున్న విధానం ప్రదర్శించబడింది. అగ్రశ్రేణి ప్రతిభ, పునర్వైద్యం సామర్థ్యం, సులభంగా పునరావృతం చేయలేని సహకార వాతావరణం కలిగిన ప్రత్యేకమైన ఎకోసిస్టమ్‌ను కలిగి ఉండటంలో ఉన్న ప్రయోజనాలను కూడా హైలైట్ చేశారు. ఇతర ముఖ్యాంశాల్లో బాధ్యతాయుత ఏఐ అనుసంధానం అలాగే ఏఐ వ్యాపార ఫలితాలను ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం గురించి చర్చించబడింది. థాట్‌లింక్స్ యొక్క సీఈఓ మరియు బ్యాంక్ ఆఫ్ అమెరికా యొక్క మాజీ గ్లోబల్ అయిన సుమీత్ చాబ్రియా మాట్లాడుతూ మేము చూసినది ఒక అద్భుతమైన ఆలోచనలు, వ్యూహాల సంయోజనమైంది.

# 8న హోటల్ మ్యారిగోల్డ్‌లో హెచ్ఎంఎ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్‌ను ప్రారంభించనున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి


Mr K Chandra Sekhar

★ అపోలో, ఐటీసీ, సైయంట్, ఐఎస్‌బీతో పాటుగా ప్రముఖ పరిశ్రమ నాయకులు పాల్గొననున్నారు

★ హెచ్ఎంఎ 60 సంవత్సరాల వేడుకలు జరుపుకుంటుంది: చంద్ర శేఖర్ అధ్యక్షుడు, హెచ్ఎంఎ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఫిబ్రవరి 8న నిర్వహించనున్న డైమండ్ జూబ్లీ 'లీడర్‌షిప్ కాన్‌క్లేవ్'లో అపోలో గ్రూప్, సైయంట్, ఐటీసీ, హనీవెల్, జాగ్గిల్, మారుత్ డ్రోన్స్, ఐఎస్బి వంటి అగ్రశ్రేణి కార్పొరేట్‌ల నాయకులు పాల్గొంటారు అని హెచ్ఎంఎ అధ్యక్షుడు చంద్ర శేఖర్ అన్నారు.

హోటల్ మ్యారిగోల్డ్‌లో జరిగే ఈ కాన్‌క్లేవ్‌కు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారు. హెచ్ఎంఎ ఇప్పుడే 60 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ కాన్‌క్లేవ్ దాని వజ్రోత్సవాలను జరుపుకుంటుంది. ఈ కార్యక్రమంలో పాల్గొననున్న ప్రముఖ వక్తలు అపోలో గ్రూప్ ప్రమోటర్-డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి, సైయంట్ వ్యవస్థాపక చైర్మన్, బోర్డు సభ్యుడు డాక్టర్ బివిఆర్ మోహన్ రెడ్డి, గ్రూప్ హెడ్-ఐటిసి వ్యవసాయ ఐటీ వ్యాపారం ఎస్ శివకుమార్, హనీవెల్ ఆటోమేషన్ చైర్మన్ డాక్టర్ గణేష్ నటరాజన్, ఐఎస్బి డీన్ డాక్టర్ మదన్ పిల్లుట్ల. ఈ సదస్సు యొక్క థీమ్ 'ఇన్‌స్పైర్, ఇన్నోవేట్, ఇంపాక్ట్'. ఈ మైలురాయి కార్యక్రమం దూరదృష్టి గల నాయకులు, పరిశ్రమ నిపుణులు మార్పు తయారీదారులను ఒకచోట చేర్చి అంతర్దృష్టులను పంచుకుంటుంది.

# హైదరాబాద్‌లో తెలంగాణ అతిపెద్ద వ్యవసాయ ప్రదర్శన "కిసాన్ 2025"




సోమాజిగూడ /మేజర్ న్యూస్: తెలంగాణలో అతిపెద్ద వ్యవసాయ ప్రదర్శనగా పేరుగాంచిన "కిసాన్ అగ్రి షో - 2025" మూడో ఎడిషన్ ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో ప్రారంభం కానుంది. వ్యవసాయ శాఖా మంత్రి ఈ ప్రదర్శనను ప్రారంభించనున్నారు.

ఫిబ్రవరి 7 నుంచి 9 వరకు కొనసాగనున్న ఈ ప్రదర్శనలో 150కి పైగా కంపెనీలు తమ ఉత్పత్తులు, సేవలను ప్రదర్శించనున్నాయి. 12,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనకు 30,000 మందికి పైగా సందర్శకులు హాజరవుతారని అంచనా వేశారు.

వ్యవసాయ రంగంలో తాజా ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతికత, యంత్రాలు, నీరు-నీటిపారుదల, ప్లాస్టికల్చర్, సురక్షిత సాగు, కాంట్రాక్ట్ వ్యవసాయం తదితర అంశాలపై ఈ ప్రదర్శన దృష్టి సారించనుంది. రైతులు, వ్యవసాయ నిపుణులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొనే ఈ వేదిక వ్యవసాయ రంగంలో పరిజ్ఞాన మార్పిడికి దోహదపడనుంది.

తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల రైతులు కూడా పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారనీ నిర్వాహకులు తెలిపారు. గత రెండు ఎడిషన్లు విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో, ఈ ఏడాది ప్రదర్శన మరింత ఆకర్షణీయంగా ఉంటుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తంచేశారు.

## ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. గురువారం మల్కాజిగిరికి చెందిన ఆశ వర్కర్లు, కార్పొరేటర్ ను కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. మల్కాజిగిరి పీహెచ్ సీని ఆధునీకరించి, దీనిలో అవసర మైన అన్నీ సదుపాయాలు కల్పించి, ప్రజలకు సేవలందే విధంగా తీర్చిదిద్దాలని ఆశా వర్క ర్లు కోరారు. అదే విధంగా తమకు ఫిక్స్ వేతనాన్ని అందించాలని, ఈ ఎస్ ఐ, పిఎఫ్, హెల్త్ కార్డ్స్ వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి వెంటనే స్పందిం చిన కార్పొరేటర్ శ్రవణ్, ఆశ వర్కర్ల సమస్య లను మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. వారి సమస్యల ను విన్న ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడు తూ.. ఆశ వర్కర్లకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు హేమలత, వసంత, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడే వారికి సముచిత స్థానం : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుందిగల్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే పని చేసేవారికి సమూచిత స్థానం కల్పిస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గంధం సాయి లీలా గురువారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మీకు అప్పగించిన బాధ్యతలను అత్యంత విశ్వాసంతో నిర్వర్తించి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ఆశయాలను ప్రజల వద్దకు తీసుకువెళ్ళి పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలనీ అయన సూచించారు.

# మందకృష్ణ మాదిగ వర్గీకరణపై భేషజాలకు పోవద్దు : మాదిగ హక్కుల దండోరా నేతల విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దశాబ్దాల పోరాటం అనంతరం దక్కిన వర్గీకరణ ఫలాలను మందకృష్ణ మాదిగ బేషజాలకు పోయి వ్యతిరేకించవద్దని మాదిగ హక్కుల దండోరా నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ, గౌరవ అధ్యక్షులు డాక్టర్ పేరు మాండ్ల రామకృష్ణ లు మాట్లాడారు.. ఎస్సీ వర్గీకరణ నివేదికను అసెంబ్లీలో ఆమోదం పొందేలా కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డి, లకు తమ దండోరా తరపున కృతజ్ఞతలు తెలిపారు. మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, మంత్రి దామోదర్ రాజనర్సింహా, వివిధ పార్టీల నేతలకు అభినందనలు తెలిపారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం అగ్రకులాలకు ఇస్తే స్పందించని మందకృష్ణ మాదిగలకు ఇచ్చిన 9 శాతం పై స్పందించడం విడ్డూరంగా ఉందన్నారు. మందకృష్ణ లక్ష డప్పులు, వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని ఏపీ రాష్ట్రంలో చేపట్టాలని హితోపదేశం చేశారు. మాల, మాదిగ నేతలంతా రిజర్వేషన్లు పెంచేందుకు ఏకమై పోరాటాలు చేయాలని వారు కోరారు.. ఈ సమావేశంలో బుగ్గ మైసయ్య మాదిగ, అందేలా భవాని రెడ్డి ,మేతరి రోజా రమణి, కుడిళ్ళ ప్రవీణ్ మాదిగ, డప్పు వీరస్వామి పాల్గొన్నారు.

# రోబోటిక్స్ శస్త్రచికిత్స దిశగా భారత్ ముందడుగు - మెరిల్ ఆధ్వర్యంలో రోబోటిక్ ఇన్నోవేషన్ సమ్మిట్

హైదరాబాద్, మేజర్ న్యూస్: రోబోటిక్స్ శస్త్రచికిత్స దిశగా భారత్ ముందడుగు వేసింది. వాపిలో ఉన్న మెరిల్ అకాడమీలో రోబోటిక్ ఇన్నోవేషన్ సమ్మిట్ (ఆర్ఐఎస్) నిర్వహించారు. మిస్సో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత రియల్ టైమ్ అనాలిటిక్స్, అత్యంత కచ్చితమైన బోన్ అలైన్‌మెంట్, శస్త్రచికిత్స కచ్చితత్వాన్ని పెంచడం జరుగుతుంది. ఈ సాంకేతికత ద్వారా జాయింట్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స విధానంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈ మిస్సోతో పాటు ఈ సమ్మిట్‌లో మెరిల్ ఇతర అధునాతన ఆర్%ఉ%డీ ప్రాజెక్టులు కూడా ప్రదర్శించబడ్డాయి. ముఖ్యంగా.. యూనీ-నీ రీప్లేస్‌మెంట్, టోటల్ హిప్ రీప్లేస్‌మెంట్, ట్రామా సర్జరీ, స్పైన్ సర్జరీ ఉన్నాయి. ఈ వినూత్న పరిశోధనలు మెరిల్ నిరంతర అభివృద్ధి లక్ష్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్స అవసరాలకు రోబోటిక్ పరిష్కారాలను విస్తరించేందుకు మెరిల్ నూతన విధానాలను అవలంబిస్తుంది. ఈ సందర్భంగా ప్రసిద్ధ ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ కేజే రెడ్డి మాట్లాడుతూ రోబోటిక్ ఇన్నోవేషన్ సమ్మిట్ ద్వారా మెరిల్ అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయడమే కాకుండా, దేశవ్యాప్తంగా శస్త్రచికిత్స నిపుణులకు, రోగులకు అందుబాటులోకి తెచ్చేందుకు చేసిన కృషి అభినందనీయం అన్నారు. మిస్సో నిజమైన గేమ్ చేంజర్ అన్నారు. ఈ సందర్భంగా మెరిల్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మనీష్ దేశ్‌ముఖ్




మాట్లాడుతూ మెరిల్ అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ సేవలను అభివృద్ధి చేయడంలో ముందంజలో ఉందన్నారు. నాలుగు మిలియన్ చదరపు అడుగులలో ఆధునిక సదుపాయాలు, తయారీ, పరిశోధన విభాగాలు.. కార్డియోవాస్కులర్, ఆర్థోపెడిక్స్, రోబోటిక్స్, డయాగ్నోస్టిక్స్, కార్డియాక్ సర్జరీ, ఎండోసర్జరీ, పెరిఫెరల్ ఇంటర్వెన్షన్, ఈఎన్టీ, శిక్షణ, ఆర్%ఉ%డీ ఉన్నాయన్నారు. మెడికల్ టెక్నాలజీ అభివృద్ధి, రోగుల సంరక్షణ మెరుగుదల, వైద్య విద్య ప్రోత్సాహానికి సహాయపడుతుందని చెప్పారు. రోబోటిక్ ఇన్నోవేషన్ సమ్మిట్ ద్వారా శస్త్రచికిత్స నిపుణులు, రోగుల భవిష్యత్తును మెరుగుపరిచే సహకార వాతావరణాన్ని నిర్మించాలనే మా దృష్టిని ప్రదర్శించామని చెప్పారు.

# ఎన్జీఓస్ కాలనీ శాఖా గ్రంథాలయ భవన నిర్మాణానికి కృషి చేయండి

**టి. పిసిసి క్యాంపెయిన్ కమిటీ మధు యాష్కి గౌడ్‌కు కాలనీ వాసుల వినతి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని శాఖా గ్రంథాలయం పూర్తిగా అస్తవ్యస్తంగా మారి పాఠకులకు ఇబ్బందిగా ఉందని, అట్టి గ్రంథాలయానికి కొత్త భవనం నిర్మించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరారు. ఈ మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో కాలనీ వాసులు గురువారం టి. పిసిసి క్యాంపెయిన్ కమిటి కన్వీనర్ మధు యాష్కిగౌడ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. శాఖా గ్రంథాలయం కొత్త భవనం నిర్మాణం కోసం ఎన్జీఓస్‌కాలనీ హౌజింగ్ సొసైటీ వారు స్థలం కెటాయించారని, భవన నిర్మాణం కోసం గ్రంథాలయ శాఖ నిధులు కూడా మంజూరు చేసిందని అయినా కూడా నూతన భవన నిర్మాణంలో కొన్ని అడ్డంకులు ఉన్నాయని వాటిని తొలగించి నూతన భవనం నిర్మాణానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. స్పందించిన యాష్కి గ్రంథాలయాన్ని సందర్శించి ఉన్న అడ్డంకులను తొలగించి నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కాలనీ వాసులు తెలిపారు. మధు యాష్కికి వినతి పత్రం అందజేసిన వారిలో వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పి.వి.కె సోమయాజులు, వేముల జైపాల్‌రెడ్డి, శ్రీ మతి కావేరి, శ్రీ మతి వర్ధని, సంజయ్, వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏటుకూరి కృష్ణ బ్రహ్మానందం పుట్టిన రోజు వేడుకలు

## కళాకారులు, పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః పుట్టిన రోజు పండుగే అందరికి మనిషి పుట్టింది ఎందుకో తెలిసేది కొందరికి అన్న సి.నా.రె రాసిన సినీ గీతం ఏటుకూరి కృష్ణ బ్రహ్మానందం విషయంలో పూర్తిగా వర్తిస్తుంది. 1928 ఫిబ్రవరి 6వ తేదీన జన్మించిన వారి 97వ పుట్టిన రోజు సందర్భంగా గురువారం ఘనంగా వారి నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులను రైస్ కిట్లు, రూపాయల నగదు బహుమతులు, శాలువాలతో సత్కరించారు. బ్రహ్మానందం వారు జిల్లా విద్యాధికారిగా ఉద్యోగం నిర్వహించి ఆ తరువాత 1986లో హైదరాబాద్‌లో ప్రొఫెసర్‌గా రిటైర్డ్ అయినారు. 1972లో మార్షిస్ దీవులకు తెలుగు బోధించడానికి కేంద్ర ప్రభుత్వం వారు కొలంబో పథకం క్రింద వారిని పంపించగా దిగ్విజయంగా అక్కడ సేవలందించారు. అక్కడ వారికి 1వ తరగతి నుండి 6వ తరగతి వరకు తెలుగు వాచకములు రాసి ఇచ్చారు. అవి ప్రస్తుతము వాడుకలో ఉన్నాయి. అవేకాక ...జాతీయ, అంతర్జాతీయ యోగ విషయాలపై దాదాపు 35 గ్రంథములను ప్రచురించారు. ఇతర సాంస్కృతిక కార్యక్రమంలో సీనియర్ రంగస్థల నటుడు మల్లాది వెంకటరమణ ని నగదు శాలువాతో సత్కరించారు. కరోనా సమయంలో వివిధ కళాకారులకు, బ్రాహ్మణులకు, పేదలకు, ఆర్థికంగా రైస్ కిట్లు, రూపాయలు 5 వందల నగదు ఇచ్చి పేదలను ఆదుకున్నారు. వీరి సోదరుడు ఏటుకూరి కృష్ణమూర్తి ని 2024 డిశంబర్ 27న త్యాగరాయ గాన సభలో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ రాయభారము పరాణిక నాటకం ను క ళాకారులు ప్రదర్శించి అభిమానులను ఆకట్టుకున్నారు. పుట్టిన రోజు వేడుకలలో యమ్. డి. అబ్బాస్ అలీ, మల్లాది వెంకటరమణ, గిడుగునాగేశ్వర్‌రావు, ఫోటోగ్రాఫర్ సుధీర్, మంజునాద్ తదితరులు పాల్గొన్నారు.

# 'అంజలి'కి అభినందన!




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : అంజలి నాట్యాలయం13 వ వార్షికోత్సవం,హంసాంజలి ఛారిటబుల్ ట్రస్టు (రహ్మత్‌నగర్)2 వ వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. వి.నవీన్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్ సిటీ అడిషినల్ డీసీపీ ట్రాఫిక్ రామదాసు తేజావత్, మోడల్ స్కూల్స్ మాజీ జాయింట్ డైరెక్టర్ డా.పాలడుగు సరోజినీ దేవి, కవి సాహితీవిమర్శకులు రామకృష్ణ చంద్రమౌళి అతిథులుగా పాల్గొన్నారు. నాట్యగురువు ,ఫౌండర్ ట్రస్టీ హంసవేణి శిష్యబృందం చేసిన సంప్రదాయ, జానపద నృత్యాలు విశేషంగా అలరించాయి.-

## 9న కేవీ 73వ పుట్టినరోజు వేడుకలుః వంశీరామరాజు



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : ఈనెల 9న ఆదివారం సా.5గం.లకు రవీంద్రభారతిలో రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీరమణాచారి 73వ పుట్టినరోజు వేడుకలను నిర్వహిస్తున్నట్లు వంశీ ఆర్ట్ థియేటర్స్ ,వంశీ కల్చరల్ ఎడ్యుకేషన్ ట్రస్టు అధినేత డా.వంశీరామరాజు ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 'వంశీ-కేవీ రమణ గ్లోబల్ మ్యూజిక్ అవార్డు 2025"-ప్రదానోత్సవం నిర్వహిస్తున్నట్లు వంశీ తెలిపారు. లిటిల్ మ్యూజీషియన్స్ అకాడమీ వ్యవస్థాపకులు సంగీత దర్శకుడు కొమాండూరి రామాచారికి ఈ పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నామన్నారు. మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. ఆచార్య ఎన్.గోపి,బొల్లినేని కృష్ణయ్య, రేలంగి నరసింహారావు,దైవజ్ఞశర్మ అతిథులుగా పాల్గొంటారు. సాయి అర్చన జ్యోస్యుల (కెనడా) చే సంప్రదాయ నృత్యం నిర్వహిస్తున్నామన్నారు. ఈమేరకు వంశీరామరాజు వివరాలను తెలిపారు. డా.తెన్నేటి సుధాదేవి, శైలజాసుంకరవల్లి కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారని, వ్యాఖ్యాతగా సుధామయి వ్యవహరిస్తుందని వంశీ తెలిపారు.



## మగ్దూం జయంతి

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ట్యాంక్‌బండ్‌పై మగ్దూం మొహియుద్దీన్ విగ్రహానికి సీపీఐ రాష్ట్రదర్శివర్గ సభ్యులు ఈటీ నరసింహ,వీఎస్‌బోస్‌లు పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. మగ్దూం స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరు చేయాలని పిలుపునిచ్చారు.మగ్దూం 117వ జయంతిని సీపీఐ ఘనంగా నిర్వహించిందిః

## బాలల ఆటాపాటా




ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ : స్లేట్ ద స్కూల్ (కర్మన్‌ఘాట్)15వ వార్షికోత్సవం ఆటాపాటలతో సమ్మోహనంగా జరిగింది. రవీంద్రభారతిలో జరిగిన ఈ వేడుకలో వివిధ కళాసంబరాల్ని నిర్వహిం చారు. స్కూల్ డైరెక్టర్ వాసిరెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొని ఫ్యాకల్టీని, పేరెంట్స్‌ను, స్టుడెంట్స్‌ను అభినందించారు. దిపింతి, జయలక్ష్మిసునిత,సింపుల్ దయమ, తెహ్నీత్‌లు వేడుకను సమన్వయం చేసారు. సంపూర్ణత శీర్షికన ఈ సంబరాలు జరిగాయి.




## కథక్ సంబరం!

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ 84వ ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్(నాంపల్లి ఎగ్జిబిషన్)లో డాక్టర్ కుందనిక కథక్ నృత్యాన్ని అద్భుతంగా ప్రదర్శించి సమ్మోహనపరిచింది. గత 17యేళ్ళుగా కుందనిక నాంపల్లి ఎగ్జిబిషన్‌లో వరుసగా ప్రదర్శనలివ్వడం విశేషం!

# మల్కాజిగిరిలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

## బిసి కులగణన, ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మక నిర్ణయం : కాంగ్రెస్ నేతలు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నివేదికపై అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదం లభించడం పట్ల గురువారం మల్కాజిగిరిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఆనంద్ బాగ్ లోని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు టి.వెంకటేష్ యాదవ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ మాట్లా డుతూ..బిసి కులగణన, ఎస్సి వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ లో తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించడం హర్షనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదించినా, ఆమోదించక పోయినా, బీసీ, ఎస్సీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని వార న్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా కులగణన, ఎస్సీ వర్గీకరణ జరగడం సాహసోపేతమైన నిర్ణయాలని అన్నారు. జీవితాంతం బీసీలు, ఎస్సీలు కాంగ్రెస్ పార్టీని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని తమ గుండెల్లో పదిలంగా నిలుపుకుంటారని తెలిపారు. కాంగ్రెస్ మార్క్ పాలనకు ఇది చక్కటి నిదర్శనమని వారన్నా రు. కులగణన, ఎస్సీ వర్గీకరణ చేయడం పట్ల కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డికి, మంత్రుల బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన మేరకు తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే పూర్తిచేసి నివేదిక అందచేశారన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట కు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందనడానికి ఇదే నిదర్శనమన్నారు. వెనుకబడిన, అణగారిన కులాల వారి అభ్యున్నతికి పాటుపడేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతలలో చేసి చూపించారని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. బీసీ జనాభా లెక్కలలో తప్పుడు లెక్క చూపించారని కావాలనే ప్రతిపక్ష రాజకీయ పార్టీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీసీ వర్గాలు ఇక ప్రతిపక్ష పార్టీ నేతల జిమ్మిక్కులు, మాయమాటలు నమ్మబోరని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయంతో బీసీలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. బీసీ గణన నేడు దేశానికే ప్రామాణికంగా నిలుస్తుందని, బీసీ వర్గాలు కాంగ్రెస్ వెంటే ఉంటారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షు డు అశోక్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్ర శేఖర్, లక్ష్మీకాంతన్న, బి కే శీను, మహిళా నాయకురాలు పద్మ వీనస్ మేరి, మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ వినోద్ యాదవ్, ఉమేష్ సింగ్, షకీల్, సంపత్ శ్రీనివాస్ యాదవ్, కృష్ణగౌడ్, కుట్టి శీనన్న, సంజయ్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు

# బీసీల కోసం మరో ఉద్యమం తప్పదు ..



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కుల గణనలోని బీసీ జనాభా తగ్గింపు అంశం సవరణకై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే కార్యాచరణ ప్రకటించాలని , లేకుంటే మరో ఉద్యమం తప్పదని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ హెచ్చరించారు. ఈ మేరకు బషీర్ బాబు ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ నేతలు కొల జనార్ధన్, గొరిగి మల్లేశం, వేముల రామకృష్ణ, సుధాకర్ ముదిరాజులతో కలిసి ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానానికి బదులు బిల్లు మరియు చట్టబద్ధతకై రోడ్ మ్యాప్ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీల జనాభాను 46 శాతం కు కుదించి, అగ్రకులాల ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు క్రమబద్ధీకరించుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాలు బీసీల అనిచివేతకై పోటీ పడుతున్నట్లు చెప్పారు. ఈ నెల 9న అన్ని బీసీ సంఘాలతో చర్చించి, ప్రభుత్వ నిర్ణయంపై తాము చేపట్టబోయే కార్యాచరణను ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు.

# చిలకలగూడా లో పరిమితులు మించి నిర్మాణాలు, చర్యలు తీసుకోని అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలోని చిలకలగూడాలో ఎక్కడచూసినా అక్రమ నిర్మాణాలే వెలుస్తున్నాయి. చిలకల గూడా, మార్కండేయ నగర్లో ఇష్టాను సారంగా నిర్మాణం కొనసాగిస్తున్నారని ఫిర్యాదు చేసినా నాగులూరి పార్క్ వెనకాల వీధిలో పరిమితులు మించి నిర్మాణం కొనసాగిస్తున్నారని స్థానికుల ఫిర్యాదుల మేరకు పేపర్ లో కథనం వచ్చిన, స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయింది. ఇకనైనా టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని లేకుంటే స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామని తెలిపారు.



# ఒకటినుంచి19ఏళ్ళలోపు పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రలు వేయాలి : జి. ముకుందరెడ్డి






సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఆరోగ్యవంతమైన సమాజమే తగిన లక్ష్యంగా హైదరాబాద్ జిల్లాలో నులి పురుగుల నివారణ మాత్రలు ఒకటినుంచి 19 ఏళ్ళలోపు పిల్లలకు నిర్దేశించిన మోతాదు మేరకు అల్బెండు జోల్ మాత్రలను వేయాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి అధికారులను సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంను పురస్కరించుకుని గురువారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల శారీరక ఏదుగుదలకు సంబంధించి డీ వార్మింగ్ టాబ్లెట్స్ ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఫిబ్రవరి,10న నిర్వహించు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా జిల్లాలో ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాల్లో, మదర్సాల్లో,ఎస్సీ,ఎస్టీ,బి.సి.,మైనార్ట గురుకులల్లో 3863 పాఠశాలల్లో,ఒకటినుంచి 19 ఏళ్ళ సంవత్సరాలలోపు 10లక్షల 17వేల 239 మంది పిల్లలు ఉన్నారని,వారందరికి నులి పురుగుల నివారణ మాత్రలను వేయించాలన్నారు. నేటినుంచి జిల్లాలోని అన్ని ప్రభుత్వప్రైవేట్ పాఠశాలల్లో ప్రార్థన సమయంలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలపై అవగాహన కల్పించాలని,తల్లిదండ్రులు తమ పిలలకు అల్బెండజోల్ టాబ్లెట్ను తప్పనిసరిగ్గా వేయించాలన్నారు. సంబంధిత అధికారులందరు సమన్వయంతో పనిచేసి నులి పురుగల నివారణ దినోత్సంను విజయవంతం చే సి,జిల్లా పేరును నిలబెట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జె. వెంకటి, డి.ఈ.ఓ. ఆర్. రోహిణి, సి.ఎం.ఓ. హెచ్. డా. పద్మజ, జిల్లా అధికారులు జి. ఆశన్న, ఆర్. కోటాజీ,వైద్య,విద్యా అధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధితో పేదలకు భరోసా : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సీఎం సహాయనిధి పథకం పేదలకు కొండంత అండగా నిలుస్తు, ఈ పథకం తన నిరంతర సేవల ద్వారా పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యానికి భరోసాగా నిలుస్తున్నదని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన కట్కామ్ శ్రీనివాస్ కు రూ. 60,000, కేతావత్ మంగమ్మ కు రూ. 22,500, ఎండి బషీర్ కు రూ. 60,000 చెక్కులను కూన శ్రీశైలం గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలకు సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం ఎంతగానో సహాయపడుతుందని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సంక్షేమం కోసం ప్రజాపాలన ముందుకు వెళ్తుందాన్నారు. అనంతరం రోజువారి కార్యచరణలో భాగంగా తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలను కలిసారు. ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుని వారి సమస్యలపై సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గం ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏ జేమ్స్, అమర్ బాబు, ధరణి, మధు యాదవ్, భరత్, మోతే శీను, సంజీవ్, టైగర్ రాములు, నియోజకవర్గం ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, అనుభవం, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.
కావలసిన సెంటర్లు
సికింద్రాబాద్, కంటోన్మెంట్, ఉప్పల్, అల్వాల్
అర్హతలు: 30 సం॥ల లోపు వయస్సు కలిగి ఇంటర్ ఉత్తీర్ణులై, స్థానికంగా నివాసం ఉన్న ఆసక్తి గల అభ్యర్థులు
9494662279
నంబర్ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

స్ట్రోక్ బాధితులు హాస్పిటల్‌కు వెళ్లడానికి ముందు వైద్య సహాయం కోసం..

# బోయరింఘర్ ఇంగెల్హైమ్ ఇండియా, ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ మధ్య ఒప్పందం



హైదరాబాద్, మేజర్ న్యూస్: హాస్పిటల్‌కు వెళ్లడానికి ముందు స్ట్రోక్ కేర్ సేవలు మెరుగుపరచడంలో భాగంగా బోయరింఘర్ ఇంగెల్హైమ్ ఇండియా, హైదరాబాద్‌కు చెందిన ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ (జీవీకే సంస్థ) మధ్య ఓ అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. ప్రభుత్వ మద్దతుతో నడిచే 108 నేషనల్ ఎమర్జెన్సీ అంబులెన్స్ సర్వీసు ద్వారా ఈ ప్రాజెక్టు అమలు చేయనున్నారు. ఈ భాగస్వామ్యం భారతదేశంలో వేగంగా పెరుగుతున్న స్ట్రోక్ కేసుల నియంత్రణలో కీలక పాత్ర పోషించనుంది. స్ట్రోక్ రోగులకు 'గోల్డెన్ పీరియడ్' (4.5 గంటల సమయం)లో చికిత్స అందకపోవడం ప్రాణాపాయం, వైకల్యాలకు ప్రధాన కారణంగా ఉంది. ఈ ఒప్పందంతో బోయరింఘర్ ఇంగెల్హైమ్ ఇండియా తన 'యాంజెల్స్ ఇనిషియేటివ్' ద్వారా ప్రత్యేక శిక్షణ అందించనుంది. ఇందులో ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ ట్రైనర్లు, కాల్ సెంటర్ సిబ్బందికి స్ట్రోక్ లక్షణాలను గుర్తించే శిక్షణ, హైదరాబాద్ ఈఎంఆర్ఐ క్యాంపస్‌లో 'ట్రెయిన్-ద-ట్రైనర్' మాడ్యూల్, అభ్యాస వనరులు, సర్టిఫికేషన్, అంబులెన్స్ సేవల కోసం ప్రత్యేకమైన స్ట్రోక్ ప్రోటోకాల్ అభివృద్ధి చేయనున్నారు. ఈ ఒప్పందంతో స్ట్రోక్ బాధితులకు అత్యవసర చికిత్స వేగంగా అందించేందుకు అనుకూల వాతావరణం ఏర్పడనుంది.

ఈ సందర్భంగా బోయరింఘర్ ఇంగెల్‌హైమ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ గగన్‌దీప్ సింగ్ బేడీ మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం స్ట్రోక్ సంరక్షణను మెరుగుపరిచనుందని చెప్పారు. అత్యవసర వైద్య బృందాలకు ఆధునిక సాధనాలు, శిక్షణతో సన్నద్ధం చేయడం ద్వారా.. ప్రతి స్ట్రోక్ రోగికి అత్యవసరంగా అవసరమైన చికిత్స అందేలా చేయడమే మా లక్ష్యమన్నారు.

ఈ సందర్భంగా ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ కే కృష్ణంరాజు మాట్లాడుతూ ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ 14 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తుందని చెప్పారు. దీని 108 అత్యవసర అంబులెన్స్ సేవలు లక్షలాది మందికి ప్రాణాధారంగా మారిందన్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం దాదాపు రెండు మిలియన్ల మందికి స్ట్రోక్ వస్తుందన్నారు. ఈ ఒప్పందం ద్వారా మా బృందాలకు అవసరమైన నైపుణ్యం, వనరులతో సమృద్ధం చేయనున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా ప్రపంచ స్ట్రోక్ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ జయరాజ్ దురై పాండియన్ మాట్లాడుతూ బోయరింఘర్ ఇంగెల్‌హైమ్ ఇండియా, ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ మధ్య ఈ సహకారం హాస్పిటల్‌కు వెళ్లడానికి ముందు స్ట్రోక్ సంరక్షణను విప్లవాత్మకంగా మార్చనుందని చెప్పారు.. స్ట్రోక్ ప్రభావాన్ని తగ్గించేందుకు బోయరింఘర్ ఇంగెల్‌హైమ్, ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ కృషి చేస్తున్నాయని చెప్పారు.

**సోనాలికా 2025 జనవరిలో అత్యధికంగా 10,350 ట్రాక్టర్ల అమ్మకాలతో**

# ప్రారంభమైందిబీ దేశీయ అమ్మకాలు పరిశ్రమ పనితీరును అధిగమిస్తూనే పెరుగుతూనే ఉన్నాయి

హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశ నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ జనవరిలో అత్యధికంగా 10,350 ట్రాక్టర్ల అమ్మకాలను నమోదు చేయడం ద్వారా 2025 నూతన సంవత్సరాన్ని స్ఫూర్తిదాయకంగా ప్రారంభించింది. ఉత్తేజకరమైన సోనాలికా ప్రయాణంలో కొత్త దశలో కంపెనీ స్థిరమైన వృద్ధిని మరియు దేశీయ మార్కెట్లో పరిశ్రమ పనితీరును అధిగమించడం, రైతు విజయానికి వ్యవసాయ ఆవిష్కరణలను అందించే బలమైన ప్రయత్నం ఉన్నాయి. జనవరి 24లో కంపెనీ మొత్తం 9,769 ట్రాక్టర్ల అమ్మకాలను సాధించింది. భారతదేశ వ్యవసాయ రంగం స్థిరత్వం మరియు నిరంతరం అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ పద్ధతుల యుగం గుండా వెళుతోంది. ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఇంజిన్‌గా వ్యవసాయ రంగంపై కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ దృష్టి సారించడంతో, ట్రాక్టర్ పరిశ్రమ కూడా దేశాన్ని ముందుకు నడిపించే కీలకమైన శక్తిగా ఉండాలి. సోనాలికా ట్రాక్టర్ పరిశ్రమలో నిరంతరం కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తూనే, ప్రతి రైతు తన వ్యవసాయ అనుభవాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లడానికి శక్తివంతమైన, సమర్థవంతమైన మరియు నమ్మదగిన వ్యవసాయ యంత్రాలను పొందేలా చూస్తోంది. 150o దేశాలలో విశ్వసనీయ బ్రాండ్ అయిన సోనాలికా కస్టమర్ సంతృప్తిని నిర్ధారించాలనే దాని నిబద్ధతపై దృఢంగా ఉంది, ఇది మరింత అపూర్వమైన విజయాలకు ప్రేరణనిస్తుంది.

ఈ అద్భుతమైన విజయంపై తన ఆలోచనలను పంచుకుంటూ, ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రామన్ మిట్టల్ మాట్లాడుతూ, 'మేము ఎల్లప్పుడూ మా నమ్మకానికి మరియు 3 ప్రధాన తత్వాలకు అనుగుణంగా జీవించాము - ఉత్తమ ఉత్పత్తులు మరియు సేవలను అందించడం, మా వాటాదారుల ప్రయోజనాలను చూసుకోవడం మరియు



ఎటువంటి సత్వరమార్గాలు లేకుండా నైతికంగా వ్యాపారం చేయడం. ట్రాక్టర్ పరిశ్రమలో కొత్త పనితీరు ప్రమాణాలను నిర్ణయించడానికి మా పరిమితులను అధిగమించడానికి ఇది ఎల్లప్పుడూ మాకు ప్రేరణనిచ్చింది మరియు 2025 ప్రయాణాన్ని జనవరిలో అత్యధికంగా 10,350 ట్రాక్టర్ల అమ్మకాలతో ప్రారంభించడానికి మాకు వీలు కల్పించింది. జనవరి 25లో మేము వాల్యూమ్‌లో పెరుగుతూనే ఉన్నాము మరియు దేశీయ మార్కెట్లో మార్కెట్ వాటాను పొందడంతో పాటు పరిశ్రమ వృద్ధిని అధిగమించాము.

దక్షిణ, పశ్చిమ మరియు మధ్య ప్రాంతాలలో నీటి జలాశయాల స్థాయిలు గణనీయంగా పెరిగాయి, 10 సంవత్సరాల సగటు %ూూూ%ని అధిగమించాయి. అంతేకాకుండా, అనుకూలమైన లా నినా పరిస్థితులు రబీ పంట విస్తీర్ణంను మరింత పెంచుతాయని భావిస్తున్నారు. 2025లో మరిన్ని మైలురాళ్లను సాధించడానికి మేము ఎదురు చూస్తున్నందున, అనుకూలీకరించిన ట్రాక్టర్లను అందించడానికి మరియు ప్రతి ప్రాంతంలో రైతుల శ్రేయస్సును కొనసాగించడానికి మేము కట్టుబడి ఉన్నాము.

# గిఫ్ట్-ఎ-స్కిల్ వెనుకబడిన మహిళల ఉచితంగా నైపుణ్యాభివృద్ధికి శిక్షణ ఇవ్వడానికి ప్యూర్ అకాడమీకి మద్దతు

★నైపుణ్యాభివృద్ధి ద్వారా మురికివాడల మహిళలకు సాధికారత కల్పించడం

★ రూ. 14 లక్షల విలువగల నాలుగు జ్యూట్ మిషన్, కుట్టు మిషన్ల వితరణ




హైదరాబాద్, మేజర్‌న్యూస్: టెక్ కంపెనీ అయిన సెంటిఫిక్, నగరానికి చెందిన స్వచ్ఛంద సంస్థ అయిన ప్యూర్ అకాడమీ లోగల వెనుకబడిన మహిళల ఉచితంగా నైపుణ్యాభివృద్ధికి, శిక్షణ ఇవ్వడానికి ప్యూర్ అకాడమీకి మద్దతు పీపుల్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ ఎడ్యుకేషన్ అనే స్వచ్ఛంద సంస్థ నైపుణ్యాభివృద్ధితో పాటు అనేక ఇతర సేవా కార్యకలాపాలలో నిమగ్నమై ఉంది. నగరంలోని బంజారాహిల్స్‌లోని రోడ్ నంబర్ 12లోని ఎన్‌బిటి నగర్‌లో నిరుపేద మహిళల నైపుణ్యాభివృద్ధి కోసం తన సిఎస్ఆర్ ప్రాజెక్ట్ కింద బుధవారం రూ. 14 లక్షల విలువైన నాలుగు జ్యూట్ కుట్టే యంత్రాలు మరియు నాలుగు కుట్టు మెషిన్ లను కంపెనీ విరాళంగా ఇచ్చిందని ప్యూర్ స్వచ్ఛంద సంస్థ ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపింది. సూర్య ప్రభ, (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) వైస్ ప్రెసిడెంట్, హెడ్ రే ష్మి, ఇమ్మాన్యుయేల్, శ్యామ్ కుమార్ నేతృత్వంలో వారి కార్యాలయం నుండి ఇతర సహోద్యోగులు, ప్యూర్ ఎన్జీఓ వాలంటీర్లు, అరుణ దారా, ఇతరుల సమక్షంలో అధికారికంగా వితరణ కార్యక్రమం జరిగింది. ప్యూర్ అకాడమీలోని అధ్యాపకురాలైన కళ్యాణి ఈసందర్భంగా మాట్లాడుతూ నగర్‌లోని దాదాపు 40 మంది మహిళలు నిరుపేద నేపథ్యాల నుండి వచ్చిన వారికి మగ్గం వర్క్, డ్రై క్లీనింగ్, చీర రోలింగ్, బ్లాక్ ప్రింటింగ్, ఆఫీస్ శిక్షణ, గ్రాఫిక్ డిజైనింగ్ (కాన్వా), చీర రోలింగ్, క్యాండిల్ మేకింగ్, స్వయం ఉపాధి పొందేందుకు అవసరమైన ఇతర నైపుణ్యాలలో ఉచితంగా శిక్షణ పొందుతున్నారని తెలియజేసింది. ప్యూర్ అనేది స్వచ్ఛంద సేవకులచే నేతృత్వహించబడే సంస్థ. వివరాలను తెలియజేస్తూ ప్యూర్ వ్యవస్థాపకురాలు (ప్రవాస భారతీయురాలు) అయిన శైలా తల్లూరి మాట్లాడుతూ ఈ విద్య, బాలికలు, ఆశ్రయ గృహాలు, ప్రత్యేక సహాయం, స్వదేశీ జనాభా, జీవనోపాధి, యువత నాయకత్వంపై దృష్టి సారిస్తుందని అన్నారు. ఇది భారతదేశంలో పనిచేస్తుంది. ఇది ఉగాండా, ఇథియోపియా, సియెర్రా లియోన్, టాంజానియా, కెన్యా, బార్బడోస్, సెయింట్ లూసియా, ట్రినిడాడ్, టొబాగోలో తన కార్యకలాపాలను విస్తరించి ఉంది. ప్యూర్ అకాడమీ అనేది ప్యూర్ స్వచ్ఛంద సంస్థ యొక్క నైపుణ్య అభివృద్ధికి సంబంధించిన చొరవ. స్వాతి, రజిత ఇద్దరూ గృహిణులు డ్రై క్లీనింగ్ నేర్చుకున్నారు. వారి జీవిత భాగస్వాములు చిన్న పనులు చేస్తారు. వారి ఆదాయం ఇళ్లను నడపడానికి సరిపోదు. ఈ మహిళలు తమ జీవిత భాగస్వాములు తమ ఇళ్లను నడపడానికి ఆర్థికంగా సహాయం చేయాలనుకుంటున్నారు. ఇద్దరూ తమ ఇళ్ల నుంచే డ్రై క్లీనింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. వారు తమ నిధులను సమీకరించగలిగిన తర్వాత రూ.15000/- విలువైన యంత్రాలను కొనుగోలు చేయాలని అనుకున్నారు. దేవ లక్ష్మి, పింకీ సాహూ ఆఫీస్‌లో శిక్షణ పొందారు. ఇప్పుడు ఉద్యోగ అవకాశాల కోసం చూస్తున్నారు. బొజ్జ భవాని డ్రై క్లీనింగ్, మగ్గం పనిలో శిక్షణ పొందారు. ఆమె భర్త కారు డ్రైవర్. శిక్షణా కార్యక్రమాల ద్వారా ఆమె సంపాదించిన నైపుణ్యాల నుండి కుటుంబానికి కొంత అదనపు డబ్బు సంపాదించగలరని ఆమె ప్రగాఢ విశ్వాసంతో ఉన్నారు.

# కౌమార మానసిక ప్రవర్తనలపై సర్వే





హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఇబ్రహీంపట్నం సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ, పీజీ మహిళా కాలేజ్ సైకాలజీ విభాగం సమన్వయంతో కౌమార ప్రవర్తనల అంశాలపై సర్వే నిర్వహించారు. వెల్ బీయింగ్ స్కేల్, ఉలా లోన్లీనెస్ స్కేల్, రోసెన్‌బర్గ్ సెల్ఫ్ ఎస్టీమ్ స్కేల్, బస్ పెర్రీ స్కేల్‌లను ఉపయోగించి ప్రశ్నాపత్రాలను తయారు చేసి జీడీసీ హయత్‌నగర్‌లోని విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లకు అందించారు. తెలంగాణ సైకాలజిస్టుల సంఘం వైస్ ప్రెసిడెంట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు సర్వేను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సైకాలజీ విభాగం కె.జ్యోతి, డాక్టర్ ఎస్.గంగాధర్, డాక్టర్ పి.నాగేంద్ర పాల్గొన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్లు ప్రశ్నాపత్రాలను చేస్తారని, ఏప్రిల్‌లో ఫలితాలు ప్రకటించనున్నట్లు ప్రొఫెసర్లు తెలిపారు.

## స్కూల్ బస్సుపై నుంచి వెళ్లడంతో చిన్నారి మృతి



హయత్ నగర్, మేజర్ న్యూస్: స్కూల్ బస్సు పై నుంచి వెళ్లడంతో చిన్నారి మృతి చెందిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద అంబర్ పేట హనుమాన్ హిల్స్ లో ఉండే నర్సింహ కూతురు రిత్విక (4) శ్రీ చైతన్య స్కూల్లో ఎల్కేజీ చదువుతోంది. గురువారం ఎప్పటిలాగే స్కూల్ కి వెళ్లి కొమ్ము గణేష్ కు చెందిన ప్రైవేట్ స్కూల్ వ్యాన్లో ఇంటికి తిరిగి వస్తుండగా, రిత్విక ఇంటికి దగ్గరలో స్కూల్ వ్యాన్ దిగగా డ్రైవర్ వ్యాన్ జాగ్రత్తగా, నిర్లక్ష్యంగారు నడపడంతో వ్యాన్ ముందు టైరు చిన్నారి తలపై నుండి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. వెంటనే చిన్నారిని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే చిన్నారి మృతి చెందిందని డాక్టర్లు చెప్పారు. ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ తీర్మానాన్ని రద్దు చేయాలి

**- ఈనెల 14న రాష్ట్ర వ్యాప్త బంధుకు పిలుపు - మాల మహానాడు నేతల వెల్లడి**

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ తీర్మానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈనెల 14న తెలంగాణ బందుకు పిలుపునిస్తున్నామని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ అన్నారు. రేవంత్ ప్రభుత్వం మాలలకు అన్యాయం చేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జేఎన్ రావు , ప్రధాన కార్యదర్శి నక్క దేవేందర్, జయరాజ్ లతో కలిసి ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలుపరుస్తున్నాడని అన్నారు. ఎస్సీలలో లేని సంచారజాతులకు 1 శాతం రిజర్వేషన్లు కల్పించడం విడ్డూరం అన్నారు. ఈ వర్గీకరణతో 57 ఉపకులాలకు అన్యాయం జరిగిందని చెప్పారు. జాతీయ ఎస్సీ కమిషన్ సంప్రదించకుండా వర్గీకరణ చేయడం రాజకీయ కుట్రలో భాగమని అన్నారు. దీనిపై తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ వేశామని చెప్పారు. కొంతమంది మాల ఎమ్మెల్యేలు, మంత్రి పదవులకు ఆశపడి జాతికి ద్రోహం చేశారని ఆవేదన చెందారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై దండయాత్రకుమాలలు సిద్ధంగా ఉండాలని కోరారు. రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి, మాల మంత్రుల దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్లి వర్గీకరణ అడ్డుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ఆమనగల్లు మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 06): మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శ్రీనివాస్ రెడ్డితో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేయించి కార్యకర్తలకు, ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ శ్రీనివాస్‌రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుపుల జంగయ్య. గుర్రం కేశవులు. మండ్లీ రాములు, వస్పుల మానయ్య, దావ ధనంజయ, జగన్, రవీందర్ నాయక్, మల్లేష్ నాయక్, ఆనంద్, నర్సింహ్మా, పులికంటి మైసయ్య, ఫరీద్, అంజి, మహేష్, అలీం, నాసర్,ప్రసాద్, గుండ్రాతి కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.